కంటి : "Arulmart"
శ్రీ జోతి వేస్ట్ పేపర్ కంపెనీ,
బ్రాంచి : 15-6-513/5 బిగం బజార్‌రోడ్
కమాల్‌ఖాదేవిడి, హైదరాబాద్
పాత న్యూస్ పేపర్లు, ప్యాకింగ్ పేపరు,
చిత్తుకాగితముల వర్తకము చేయువారు
హెడ్ ఆఫీసు: 21, అబ్బాస్ స్ట్రీట్ వీధి, మద్రాసు-1.
ఇతర బ్రాంచీలు: రాయచోటి, తిరుపత్రం, బెంగుళూరు.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 305

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

వైద్యరత్నం ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పైన్తుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

320842

శుక్రవారం 5-2-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కాంగ్రెస్ అధ్యక్షత కేరళలో సుస్థిర ప్రభుత్వ స్థాపనకు కృషి

విజయవాడలో రింగ్ రోడ్డు నిర్మాణం

ఇంద్రకీలాద్రి గుండా సొరంగం త్రవ్వాలని యోచన

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఇంద్రకీలాద్రి కొండ గుండా సొరంగం త్రవ్వి విజయవాడ చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించదలచారు. త్వరలోనే సొరంగం త్రవ్వకం ప్రారంభం కాగలదని కూడా తెలుస్తోంది.

ఈ పథకం పూర్తిఅయితే పడమర వైపు రెండు కూర్డాలు ఏర్పడి కాకోళంద్రి తిప్పివేయటమే గాక అటు పశ్చిమ పట్టణం అభివృద్ధి అవుటకు అవకాశం ఏర్పడుతుంది.

కొండకు అంద గజాల వెడల్పున సొరంగం చేయుటలని వుంటుందనీ, ఈ మధ్యనే పలువురు పట్టణవాసులు తెలుపుతోంది.

ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్ పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను బాగు చేయుటకు ఎంతో కృషిచేసినా పరిస్థితిలో పెద్దమార్పు ఏమీ కనబడటం లేదు. మంచి రోడ్లు మీద కూడా అక్కడక్కడ మురికి కాల్లా రుకుప్పలు పడి వుంటాయి.

గుంటూరు జిల్లాలో జమాబందీ

నాలుగు తాలూకాల గ్రామోద్యోగుల గైర్ హాజర్

హైదరాబాద్, ఫిబ్రవరి 4: గుంటూరు జిల్లాలోని వినుకొండ, వల్లూరు, గురజాల, పల్నాడువల్లి తాలూకాలకు చెందిన పెయ్యిమంది గ్రామోద్యోగులు కరవు భత్యము రు. 6 లు ఇప్పించగోరుతూ ఫిబ్రవరి ఒకటినుండి జమాబందీ పనికి హాజరు కావటంలేదు.

ఇంతకు పూర్వము గ్రామోద్యోగులు జనవరి 31 నుండి వీ. విల్ 30 వరకు తలవు దరఖాస్తులు పెట్టగా, కాని తహశీల్దార్లు వారికి తలవు నిరాకరించారు.

శాసనపరిషత్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 4: ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ మరల ఫిబ్రవరి 30 తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు కౌన్సిల్ హాల్లో సమావేశమవుతుంది.

ఈ 11 న ఢిల్లీకి క్రుశ్చేవ్ ఆగమనం

ప్రధాని నెహ్రూతో రెండు రోజులపాటు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ఈనెల 11 న ఇక్కడికిచ్చి 16 న కలకత్తా మీదుగా రంగూన్ పోతారు.

శ్రీ క్రుశ్చేవ్ కార్యక్రమ వివరాలు ఇంకా ఖచ్చితంగా తెలియకపోయి వప్పటికీ వీరు ఢిల్లీలో రెండు రోజులుండి ప్రధాని నెహ్రూతో నిరాయుధీకరణను గురించి, ఇంకా ఇతర అంతర్జాతీయ సమస్యల గురించి చర్చలు జరుపుతారని తెలుస్తున్నది. రాజస్థాన్ లో మూరత్ ఘర్ వద్ద గల యాంత్రిక వ్యవసాయ క్షేత్రాన్నిగూడా వీరు చూస్తారు. ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేస్తున్న ఈ క్షేత్రాన్ని సోవియట్ యూనియన్ పరిభాషా చేసిన వ్యవసాయక యంత్రాల సహాయంతో అభివృద్ధి పరుస్తున్నారు. దిల్లీలోని ఇంకా కొన్ని యంత్రాలను ఉపయోగంలోకి తేవలసి ఉంది.

సోవియట్ సహాయ సహకారాలతో నిర్మించబడిన భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని గూడా రష్యా ప్రధాని దర్శిస్తారు.

వికయాలపన్ను చట్టానికి సవరణలు

సలహాసంఘంచే ఆక్షేపణల పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 4: విక్రయంపన్ను సలహాసంఘం త్వరలోనే సమావేశమై 1957 సంవత్సరపు విక్రయం పన్ను చట్టం పరిధిలోకి వర్తకులు తెలుపుతున్న ఆక్షేపణలను పరిశీలిస్తారు.

బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టేముందు సలహాసంఘం అభిప్రాయాలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించగలదని అందువలన ఈ సందర్భంలో అందోళనకు అవసరం ఏమీలేదని ప్రభుత్వము ఒక ప్రకటనచేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి సాధించిన విజయాలను ప్రశంసిస్తూ మొన్న 1 వ తేదీన హైదరాబాదులో ప్రత్యేక సభ జరిపారు. రాష్ట్రప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి 'అభినందన గ్రంథం' సమర్పిస్తూ ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, సభాపతి శ్రీ కాళేశ్వరరావు, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర ప్రముఖులు సభకు హాజరైనారు.

వ్యవసాయానికి తృతీయ ప్రణాళికలో రు 1092 కోట్లు

దేశాన్ని స్వయంపోషకం చేయడానికి పథకాలు: శ్రీ పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: తృతీయ పంచవర్ష ప్రణాళిక కింద దేశంలో వ్యవసాయోత్పత్తులు పెంచడానికిగాను 1092 కోట్ల రూపాయలు ఖర్చు కాగల పథకాలను తనశాఖ సిద్ధం చేసినట్టు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వివరించారు. తృతీయ ప్రణాళిక చివరకు పంటల రాలుబడినివెంచి, ఆహారంలో దేశానికి స్వయంపోషకత్వం సమకూర్చడం ఈ పథకాల లక్ష్యంగా వుందన్నారు.

పశుగణాభివృద్ధి, పాల పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, అటవీ సంపదల అభివృద్ధికి సంబంధించిన పథకాలు వీనిలో వివరంగా వున్నాయన్నారు.

1092 కోట్లు ఖర్చుతో 1965-66 నాటికి లక్ష్యమైన పంటలవారీ కోటాలు వివి: ఆహారధాన్యాలు 10-11 కోట్ల టన్నులు; చక్కెర 42 లక్షల టన్నుల (బెల్లం రూపంలో) నూనె తీతాలు 92 లక్షల టన్నులు. పత్తి 78 లక్షల బేళ్లు; జనపనార 65 లక్షల బేళ్లు.

ఈ కోటాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికకంటే నూటికి 28.6 శాతంలు అధికంగా వున్నాయి: తొలి ప్రణాళికలో సాలుకు సగటున పంటల అధికోత్పత్తి నూటికి 2.80 శాతంలు కాగా, ద్వితీయ ప్రణాళికకింద నాలుగుశాతంలు చేశారు. తృతీయ ప్రణాళికకింద నూటికి 5.70 శాతంలకు పెంచాలని లక్ష్యిస్తున్నారు.

ఇలా పంటల అధికోత్పత్తి అనేది దీర్ఘకాలలక్ష్యం, ఇక సత్వరమే ఆహారధాన్యాల పరిస్థితి కానికగాను గానువచ్చే 12.18 కాలలలోను దేశంలోని "కీలకప్రాంతాలలో" 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిల్వచేయడాన్ని పూర్తిచేయదలచినట్లు గా శ్రీ పాటిల్ చెప్పారు. ఆయా ప్రాంతాలలో ఆహారధాన్యాల కొరతను నివారించడానికి, పరిస్థితులలో విపరీతమైన హెచ్చుతగ్గులకు, కొంగ నిల్వలద్వారా అధిక లాభాలను నివారింపజేయడానికి ఈ చర్యను ఉద్దేశించామన్నారు. ఇలా ధాన్యం నిల్వచేయడానికి గిడ్డంగుల నిర్మాణాన్ని కూడా పూర్తిచేస్తారు. ప్రస్తుతం 15½ లక్షల టన్నులు నిల్వ చేయగల గిడ్డంగులు వున్నాయి. వీనిని 35 లక్షల టన్నులకు పెంచదలచారు.

సత్వరమే ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడానికిగాను "సాంద్ర వ్యవసాయ పథకం" తలపెట్టారు. దీనిని ఎదు రాష్ట్రాలలోని నిర్దిష్టమైన ఏడుజిల్లాలలో వున్న పందిజిల్లాలలో అమలు జరుపుతారు (ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాను, మద్రాసులోని తంజావూరుజిల్లాను నిర్ణయించారు). ఈ పథకానికి కొగలఖర్చులో హెచ్చుభాగం ఫోర్డు ఫౌండేషన్ సంస్థవారు ఇస్తున్నారు. ఇతర సౌకర్యాలు సమకూర్చడంతోబాటు అవసరపు సిబ్బందికి కొగల ఖర్చులో పరం భారతప్రభుత్వం భరిస్తుంది.

ఈ పథకాలకిందనే పశ్చిమ జర్మనీ ప్రభుత్వం కూడా 20 కోట్లరూపాయల మార్కుల సహాయం చేస్తున్నది. ఈ మొత్తాన్ని వినియోగించుకొని, మరి 7 జిల్లాలకు ఈ పథకాన్ని విస్తరింపజేయాలనే యోచనలు జరుగుతున్నాయని శ్రీ పాటిల్ చెప్పారు.

మొత్తం మీద ఈ సాంద్ర వ్యవసాయ పథకాలకు 92 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు: ఈ పథకాలు అమలు జరిగే 100 జిల్లాలలోను మొగ ప్రాంతం 58 లక్షల ఎకరాలు. అందులో సగానికి ఇరిగేషన్ వసతులు వున్నాయి. వాటి వల్ల అదనంగా 22 లక్షల 70 వేల టన్నుల ధాన్యాలు పండించవచ్చునని అంచనా వేశారు: వరటున ఎకరాకు అయిదు మణుగుల ధాన్యాన్ని అదనంగా పండించవచ్చునని భావిస్తున్నారు.

పాశ్చాత్య మిత్రరాజ్యాలకు అణ్వస్త్రాలసప్లై: ఐక్ అనుకూల్యం

అమెరికా భద్రతకూ ఇది అవసరమని వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 3: పాశ్చాత్య మిత్రరాజ్యాలకు అణ్వస్త్రాలను తరలించడంవైగల విధి నిషేధాలను సడలిస్తూ చట్టాన్ని మార్చదగునని, ఈ సడలింపు అమెరికాకే క్షేమప్రదమని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

అమెరికాకు విశ్వసపాత్రమైన రాజ్యాలకు, క్లిష్ట సమయంలో అమెరికాకు బలంగా నిలవగలవని నమ్మకంకల రాజ్యాలను మాత్రమే కొత్త ఏర్పాటు పథకంచలవేని కూడా ఆయన విశదపరచారు.

సాధారణంగా పంపన్నమైన కొన్ని మిత్రరాజ్యాలకు అణ్వస్త్రాలను మార్చగతం చేసేందుకు ఐసెన్‌హోవర్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా? అన్న విషయంపై అమెరికా కాంగ్రెసుకు చెందిన అణుశక్తి సంఘం రహస్యంగా చర్చలు జరిపినట్లు వార్తలు వెలువడినవి. దానిపై విలేకరులు ప్రశ్నించగా ఇప్పటి చట్టంప్రకారం మిత్రరాజ్యాలకు అణుశక్తి రహస్యాలను నల్లడించడానికి మాత్రమే అవకాశం వున్నదని అణ్వస్త్రాలు సరఫరా చేయడానికి వీలు లేదని అన్నారు. ఒక మిత్రరాజ్యం భద్రతకు రుచి పడకుండా చెయ్యగలిగేంతటి అణ్వస్త్రాన్ని మరింత శక్తిమంతం చెయ్యడానికి తగు ఆయుధాలివ్వవలసి వుంటుందనే అభిప్రాయం వ్యక్తపరుస్తూ అమెరికా అధ్యక్షుడు ఇంకా యిలా అన్నారు:

"చట్టం సమ్మతించినప్పటికీ, రహస్యాలు తెలియని పనులు చాలా రాజ్యాలు మిత్రరాజ్యాలకు అందజేయడానికి నేను అంగీకరించను. రహస్యాలు సమాచారం తెలిసిపోయినప్పుడు కమ్యూనిస్టు గురాక్రమణను నిరోధించడంలో తమకు (అమెరికాకు) బలంగావున్న మిత్రరాజ్యాలకు తగు సహాయం ఎందుకు చెయ్యరాదో అర్థంకాకుండా వున్నది."

అణ్వస్త్ర పరీక్షల నిషేధ మహాసభ

ఒక ప్రశ్నకు శ్రీ ఐసెన్‌హోవర్ సమాధానమిస్తూ అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధానికి రష్యాంతో అవకాశం వున్నంతవరకూ చర్చలలో పాల్గొనే నిమిత్తం తమ ప్రతినిధులను జెనీవాలోనే వుంచగలమని చెప్పారు.

ఇతరదేశాల చేతులలో అణ్వస్త్రాలు పడకుండా చెయ్యాలంటే అందరికీ సమ్మతం వుండగల అణ్వస్త్ర పాటవ పరీక్షానిషేధ ఒడంబడిక చేసుకోడమే, ఈ లక్ష్యమార్గమన్నారు.

అణ్వస్త్రాల ఉత్పత్తివ్యయభారం మరింతగా పెరగటంతో మొదటి యాటం బాంబు తయారుగా చేయకముందు అమెరికా దాదాపు 200 కోట్ల డాలర్లు సెచ్చించిందని, దరిమిలా ఏటా అణ్వస్త్రాలపై ఖర్చు చేస్తున్న సొమ్ము అంతకు ఎమీ తగ్గలేదని చెప్పారు.

500 పడకలతో విజయవాడకు కొత్త ఆస్పత్రి

ప్రభుత్వ నిర్ణయం: వైద్యకళాశాల కూడా ఏర్పాటుచేయాలని సంకల్పం

హైదరాబాదు, ఫిబ్రవరి 4: విజయవాడలో 500 పడకలతో సర్వ సౌకర్యాలుగల ఆసుపత్రిని తృతీయప్రణాళికాలంలో నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ నెల 25 వ తేదీన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నల్గొండ ఆసుపత్రిలో శంకుస్థాపన నిర్ణయం చేస్తారు. ఈ పనే పని ప్రారంభ మవుతుంది.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గం విజయవాడ ప్రజల న్యాయమైన ఆందోళనమనించి, రాజధాని తరువాతి పెద్దపట్టణమైన విజయవాడలో పెద్దదిగా ఆసుపత్రి నిర్మించాలని నిర్ణయించింది. అంతేగాక విజయవాడలో ఒక వైద్యకళాశాలకూడా ఏర్పాటు చేస్తారు.

ప్రస్తుతం విజయవాడలో ఉన్న ఆసుపత్రిని రు. 2 లక్షలు పెట్టి 100 పడకలు ఉండేట్లుగా ఏర్పాటు చేస్తారు.

గత ప్రణాళికలో నిజామాబాదులో ఒక మంచి ఆసుపత్రిని కడతారు.

ఢిల్లీకి రాష్ట్రకాంగ్రెస్ నాయకులు, గవర్నర్ శ్రీ బూర్గుల ప్రయాణం

ప్రజాస్వామ్యపక్షాల ఐకమత్యం కాపాడాలని శ్రీ సంజీవరెడ్డి ప్రభృతుల విజ్ఞప్తి

ముఖ్యమంత్రిత్వానికి నలుగురు అభ్యర్థులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు, ముస్లింలీగు పక్షాలు సమైక్యంగా ఎన్నికలలో పోటీ చేసి ఘనమైన విజయాన్ని సంపాదించుకొనడంతో పాటు కేరళలో సుస్థిర మంత్రివర్గనిర్మాణానికి సమాలోచనలను ప్రజాస్వామ్య పక్షాల నాయకులు ప్రారంభించారు. "సమైక్యంగా పోటీ చేశారు కనక సమైక్యతతో పాలించాలి" అనేమాట సర్వత్రా వినవస్తున్నది.

ఎన్నికలకు పూర్వం ప్రజాస్వామ్య పక్షాలు మిశ్రమ మంత్రివర్గ నిర్మాణానికి ఎలాంటి ఒప్పందాలను చేసుకోలేదు కాని తాము గెలుపొందినప్పుడు రాష్ట్రంలో సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయగలమనే వాగ్దానాన్ని మాత్రం పోటర్లకు బహిరంగంగా చేశారు.

ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చినవి కనక, కేరళలో మిశ్రమమంత్రివర్గాన్ని నెలకొల్పాలా లేక ఆంధ్రలోలాలే విభిన్నపక్షాలు కలిసి ఒక శాసనసభా పక్షంగా ఏర్పడి మంత్రివర్గాన్ని నిర్మాణంచేయాలా అనేది ప్రజాస్వామ్యం పక్షాలు ఇప్పుడు నిర్ణయించుకోవలసివుంది: ఒకే శాసనసభాపక్షంగా ఏర్పడినప్పుడు, దానికి ఎవ్వరు నాయకత్వం వహించాలనే సమస్యను కూడా పరిష్కరించుకోవాలి. ఈ సందర్భంలో ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ పట్టంతాను పిళ్ళై, ఇద్దరు, ముగ్గురు కాంగ్రెసు నాయకుల పేర్లు వినవస్తున్నవి.

అయితే ఎన్నికలకు పూర్వమే కాంగ్రెసు, ప్రజా సోషలిస్టు అధిష్ఠాన వర్గాలవారు, కేరళలో ఏర్పడ్డ మంత్రివర్గంతో పాటి నాయకులకు ఎలాంటిసంబంధం వుండరాదనే ఏకాభిప్రాయానికి వచ్చారట. అంగుబల్లనే కాంగ్రెసుపార్టీ తన పాటినాయకులను కొందరిని ఎన్నికలలోపోటీచేయకుండా దూరంగా వుంచింది. కాని ప్రజాసోషలిస్టుపార్టీ మాత్రం అలా చేయలేకపోయింది: అదీగాక శాసనసభలో హెచ్చు సంఖ్యాబలం కాంగ్రెసుపార్టీకి కలుగకనుక, కేరళలో ఏర్పడనున్న కొత్త మంత్రివర్గంలో దానిది ప్రధానపాత్ర కావడం తథ్యం.

పోతే కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, ముస్లింలీగులమధ్య ఎన్నికలకు పూర్వమే కొత్త మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి సూలంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. అయితేఈనిర్ణయం పరిణామాలు ఎలా వుండగలవనేది కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఇప్పుడు పరిశీలించవలసి వుంది. ఉదాహరణకు ముస్లింలీగుతో కాంగ్రెసు పొత్తుకుగుర్చుకొన్నప్పుడు పరిణామాలుఏమిటనేది ప్రధానాంశంగా వుంది. కాంగ్రెసుకు వున్న ఆర్థిక కార్యక్రమాలవంటివిముస్లింలీగుకూడా కలవని కాంగ్రెసువర్గాలు వచ్చజెబుతున్నప్పటికీ, ఉత్తరాదినతిరిగి ముస్లింలీగు అలేతి డానికి చేస్తున్న ప్రయత్నాలమీద దీని ప్రభావం ఎలా వుండగలదనే ఆందోళన కాంగ్రెసువాదులలో కొనవస్తున్నది.

సమైక్యతతో సుస్థిరపాలన

తిరువనంతపురం, ఫిబ్రవరి 4: కేరళలోని వలుమూలలనుంచి ప్రజాస్వామ్య పక్షాల విజయవారలు ఒకవైపున ఇంకా వస్తూవుండగానే, మరొకవైపున రాజధానిలో కొత్తమంత్రివర్గ నిర్మాణాన్ని గురించిన సమాలోచనలు ప్రారంభమైనాయి.

కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు న్యూఢిల్లీలో సమావేశమౌతున్నది. ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఫిబ్రవరి 8 నుంచి పరిణామకు సమావేశమౌతున్నది. ఈ సమావేశాలకు కేరళ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్ళతోడా హాజరౌతున్నారు. ఈ సందర్భంలోనే ఆయన కాంగ్రెసు అగ్రనాయకులను కూడా కలుసుకుంటారు.

ఇలా రాష్ట్రంలో ప్రధాన కాంగ్రెస్ కార్యవర్గం రెండురోజులలోనే సమావేశ మౌతున్నది. ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం ఎర్నాకులంలో రేపు సమావేశ మౌతున్నది. రాష్ట్ర ముస్లింలీగ్ కార్యవర్గ సమావేశం కూడా ఆరవ తేదీన కాలికట్ లో జరుగనున్నది.

కేరళ గవర్నరు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు, రాష్ట్రపతితో సమాలోచనలకుగాను ఒకటి రెండురోజులలో ఢిల్లీ వెడుతున్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకరి కూడా న్యూఢిల్లీకి ప్రయాణమౌతున్నారు. నిన్న సాయంకాలం ఆయన గవర్నరు ను కలుసుకున్నారు.

ఫిబ్రవరి 15 వ తేదీకి కేరళలో కొత్త మంత్రివర్గం ఏర్పడగలదని కాంగ్రెసు, ప్రజా సోషలిస్టువర్గాలు భావిస్తున్నవి.

ఈ ఎన్నికలలో గెలుపొందిన ప్రజాస్వామ్య పక్షాల నాయకులలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకరి పాతి సంబంధిలో కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ పి. టి. చాకో, ప్రముఖ కాంగ్రెసు నాయకులు శ్రీ కురూరి నీలకంఠన్ నంబూద్రిపాద్, శ్రీ ఆర్. రాఘవమీనన్, ముస్లింలీగ్ నాయకుడు శ్రీ కె. ఎం. సీతీసాహెబ్, ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్ళై వున్నారు.

శంకర్ వ్యాఖ్య

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకరి నేటి సాయంకాలం గవర్నరును కలుసుకున్న తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "విమోచన సమరంలోను, ఎన్నికలలోను ప్రజాస్వామ్య పక్షాలు ప్రదర్శించిన త్యాగం, సహకారం, మంత్రివర్గ నిర్మాణంలోను, సుస్థిరమైన ప్రజాపాలనలోను కొనసాగాలి" అన్నారు.

దురదృష్టవశాత్తు అక్కడా, ఇక్కడా కొన్ని హింసాపర్వాలు జరిగినప్పటికీ, అన్ని రాజకీయ పక్షాలవారు, వారి కార్యకర్తలు ప్రశాంతి వాతావరణంలో వ్యవహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం మొత్తం మీద విమోచన దినోత్సవాన్ని హుందాతనంతో, శాంతిగా తొలు జరుపుకోవగలమన్నారు కూడా.

"దేశ సరిహద్దులో ఏర్పడిన ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సంపూర్ణ ఐకమత్యం అవసర మంటున్నారు మన రెడ్డిగారు; అందుచేత మనలో మనం చీటికి మాటికి పోట్లాడుకొని లాభంలేదు, తెలిసిందా?"

దక్షిణాఫ్రికా జాతిద్వేషం: బ్రిటిష్ ప్రధాని ఖండన

ఎవరేమనుకొన్నా తమ విధానం మారబోదని వెర్వోర్డ్ జవాబు

కేప్‌టౌన్, ఫిబ్రవరి 3. దక్షిణాఫ్రికా ప్రభుత్వం విధానంలోని కొన్నిఅంశాలను, ఆత్మద్రోహానికి సిద్ధపడితేతప్ప, బ్రిటన్ బలపరచజాలదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హారాల్డ్ మాక్మిలన్ నేడిక్కడ నిర్మొహమాటంగా చెప్పివేశారు.

దక్షిణాఫ్రికా పార్లమెంటు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఆఫ్రికా ఖండంలో ఆ మూలనుంచి ఈమూల వరకు వస్తున్న జాతీయతా ప్రభంజనాన్ని ప్రభుత్వాలు గుర్తించి మేలుకొనడం మంచిదని ఆయన హితవుచెప్పారు కూడా.

శ్రీ మాక్మిలన్ ఇంకా యిలా అన్నారు:

"కొమనవెల్తు పక్షాలలో దక్షిణాఫ్రికాను బలపరచడమూ, ప్రోత్సహించడమూ మా అభిమతమే అయినప్పటికీ స్వాతంత్ర్య ప్రియ ప్రజల రాజకీయ భవితవ్య నిర్ణయంలో కొన్ని ప్రాంతాలలో మేము అనుసరిస్తున్న విధానాలకు విరుద్ధంగా దక్షిణాఫ్రికా విధానాలను మేము బలపరచడం మాత్రం ఎన్నటికీ సాధ్యంకాదు. నిర్మొహమాటంగా చెప్పాలంటే ఇది ఆత్మద్రోహమే.

"ఆఫ్రికాలో ఆ మూలనుంచి ఈ మూలవరకు వీస్తున్న జాతీయతా ప్రభంజనాన్ని ఎవరు ప్రభుత్వాలు గుర్తించడం మంచిది. దక్షిణాఫ్రికా వస్తువులను బహిష్కరించేందుకు బ్రిటన్‌లో ప్రయత్నాలు జరగడం మంచిదికాదు.

"జాతీయభావం ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా వుంటవచ్చు. మొత్తానికి విశాల ఆఫ్రికా ఖండంలో అడుగడుగునా అది కనవస్తున్నది. ఇది రాజకీయసత్యం.

వెర్వోయెర్డ్ వితండవాదం

సభాంతంలో దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెండ్రిక్ వెర్వోయెర్డ్ కృతజ్ఞతాభివందనం అర్పిస్తూ తాము అనవలసిన విధానాలు న్యాయమైనవి, పరిధియైనవి అని తాము, తన ప్రభుత్వము నిశ్చయిస్తున్నట్లు నొక్కి చెప్పారు.

"మన మార్గాలు వేరుకావచ్చు. కాని మనం పరస్పరం అర్థంచేసుకోడానికి ప్రయత్నించుదాము" అని ఆయన పేర్కొన్నారు కూడా.

భారత ప్రభుత్వము

వ్యవసాయ యంత్ర పరికరములను వాడుట, ఉపయోగించుట, క్రమస్థితిలో ఉంచుటకు శిక్షణ యిచ్చు కోర్సు.

ట్రాక్టర్ ట్రెయినింగ్ అండు టెస్టింగ్ సేషన్. బుద్నీపోస్టు (R.S.) సెహోర్ జిల్లా, మధ్యప్రదేశ్ నందు జరుపబడు స్వల్పకాల శిక్షణ తరగతులలో చేరుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

శిక్షణ కాలము : 6 వారములు.

ప్రారంభపు తేదీ : 1960 ఏప్రిల్ 1వ తేది.

కనీస విద్యార్హతలు : మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష, మరియు మెకానికల్, ఆటో మొబైల్, మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగులో సాంకేతిక కార్హతలు వుండవలెను. స్వంత ట్రాక్టరు, స్వంత భూమి గలవారుకూడా యీ శిక్షణలో చేరుటకు అర్హులు.

వయస్సు : 18 నుండి 40 యేండ్లు మధ్య నుండవలెను.

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ : కౌంసిలరువారు ఆఫీసరు ఇన్‌ఛార్జి, ట్రాక్టర్ ట్రెయినింగ్ అండ్ టెస్టింగ్ సేషను, పి. ఓ. బుద్నీ, (R. S.) సెహోర్ జిల్లా, (మధ్యప్రదేశ్) వారినుండి కాపీ 1 టికి రు. 1/-బంతుల మనియార్డరుద్వారా లేక, "ఆఫీసరు ఇన్‌ఛార్జి, ట్రాక్టర్ ట్రెయినింగ్, అండ్ టెస్టింగ్ సేషన్" వారికి బుద్నీ (R. S) పోస్టాఫీసులో చెల్లించబడునట్లు క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరుద్వారా చెల్లించి పొందవచ్చును. దరఖాస్తు ఫారమునకు బ్రాసే వుత్తరములో స్వంత అడ్రసుగల 9" × 4" పరిమాణముగల (పోస్టు స్టాంపులు అంటించని) కవరుతో పంపవలెను.

శిక్షణకాలములో ప్రతి అభ్యర్థికి ఉచిత నివాస వసతి యిస్తూ, నెల 1 టికి రు 50/-లు స్టయిఫెండు చెల్లించబడును.

ధరఖాస్తులు అందుకొనబడుటకు ఆఖరు తేది 1960 మార్చి 5 వ తేది.

పై తేదీ దాటినతరువాత చేరే దరఖాస్తులు ఆలోచింపబడవు. DA-565 (12)

కాఫీ బోర్డు, బెంగుళూరు

మైసూరువారు 29-1-60 తేదిన జరుపబడిన కాఫీ పూల్ అమ్మకములో జిల్లావారీగ నిమిత్తము యీ క్రింది తెలిపిన రకములు, తరగతుల కాఫీ టోకువర్తకులద్వారా విడుదల చేయబడినది.

క్రమ నెం.	రకము, తరగతి.	(కిలోన్‌లో) పరిమాణము	50 కిలోన్ లేక సుమారు 113 పౌనులయూనిట్ 1టికి ధరల వివరములు (రూపాయలలో పైసలు వద్ది, పర్కున్నవద్ది (అమ్ముకంపన్ను, స్థానిక పన్నులు ప్రత్యేకం.)
1	2	3	4
	అరేబికా చెర్రీ		
1.	అరేబికా చెర్రీ పిబి	3,598	194.95 టు 201.00
2.	అరేబికా చెర్రీ గ్లైనింగ్స్ పిబి	16,722	198.50 టు 198.95
3.	అరేబికా స్ట్రిప్పింగ్స్ పిబి	3,725	192.95
4.	అరేబికా చెర్రీ ఫ్లాట్స్	19	194.00
5.	అరేబికా చెర్రీ ఎ	32,349	196.95 టు 200.95
6.	అరేబికా చెర్రీ బిబి	600	198.95
7.	అరేబికా చెర్రీ బల్క్	4,419	176.10 టు 186.00
8.	అరేబికా గ్లైనింగ్స్ బల్క్	1,463	176.10
9.	అరేబికా టెయిల్స్ బల్క్	3,900	188.75
10.	అరేబికా లెట్స్ బల్క్	3,080	178.00
11.	బర్డు పార్స్ మెంటు ఫ్లాట్	600	212.95
12.	పార్స్ మెంట్ టైల్స్ ఫ్లాట్స్	2,500	212.95
	మొత్తం	72,970	
	రొబస్టా		
13.	రొబస్టా చెర్రీ పిబి	98,384	160.90 టు 170.25
14.	రొబస్టా గ్లైనింగ్స్ పి.బి.	10,566	166.90 టు 171.85
15.	రొబస్టా పార్స్ మెంట్ పి.బి.	5,507	168.10 టు 175.15
16.	రొబస్టా చెర్రీ ఫ్లాట్స్	1,56,169	165.00 టు 171.00
17.	రొబస్టా గ్లైనింగ్స్ ఫ్లాట్స్	14,757	170.50 టు 171.10
18.	రొబస్టా పార్స్ మెంట్ ఫ్లాట్స్	1,410	168.10
19.	రొబస్టా గ్లైనింగ్స్ బల్క్	5,000	156.10
20.	రొబస్టా చెర్రీ బల్క్	17,954	161.00 టు 166.10
21.	రొబస్టా చెర్రీ బ్లాక్స్	22,872	180.70 టు 182.75
22.	రొబస్టా చెర్రీ బిట్స్	7,128	114.00 టు 188.00
23.	రొబస్టా చెర్రీ బ్లాక్స్/బ్రాన్స్	70,886	188.05 టు 188.70
24.	రొబస్టా గ్లైనింగ్స్ బ్లాక్స్/బ్రాన్స్	2812	187.00
25.	రొబస్టా చెర్రీ ఎ	9,728	168.00 టు 169.25
	మొత్తం	4,23,018	
	పల్లు మొత్తం	4,95,988	

కొనుగోలుదార్లు తమకు కావలసిన పరిమాణములు, రకములు వారికి సమీప మందున్న డీలరుద్వారా పొంద గోరడమైనది.

బెంగుళూరు, 2-2-60. } జి. ఎస్. శ్రీనివాసన్, ఐ. ఏ. ఎస్. చీఫ్ కాఫీమార్కెటింగ్ ఆఫీసరు.

నర్సాపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు సీల్డు టెండర్లు 15-2-1960 తేదీ పా॥ 4 గంటలవరకు మునిసిపల్ ఆఫీసులో కమీషనరుచే తీసుకొనబడును. అదే దినం సాయంత్రము 4-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరు ఫారము 1-కి రూ. 1/- చొప్పున మున్సిపలు ట్రజరీలో చెల్లించి టెండరు ఫారము పొందవచ్చును. టెండర్లు కౌన్సిలరు వారి అంగీకారము లోబడియుండును. వివరములు ఆఫీసు పనివేళలో అడిగి తెలుసుకొనవలెను.

పని పేరు	ఎస్టిమేటు మొత్తము	కాంట్రాక్టు మొత్తము	2½% ధరావత్తుడిపోజిట్టు
జాలాజికల్ పార్కు, మీర్ ఆలం టాంకు, హైదరాబాద్ (ఆం. ప్ర.) వద్ద గార్డనుకు విధి దీపములకు, R. C. C. దీప స్తంభములు సప్లయి చెసి, బాటుటకు.	రు. 39,900/-	రు. 38,750/-	రు. 969/-

టెండరు షెడ్యూల్సు, కాంట్రాక్టు ఇతర వరతులకు బాటి ఖరీదు క్రింద రు. 1.08 గవర్నమెంటు ట్రజరీలో "P. W. Remittances – III-O. R. Receipts on account of P. W. D. Electrical Engineer (General) Andhra Pradesh" భాగాకు జమకట్టి, పదరు చలాను ఎలెక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) ఆంధ్రప్రదేశ్, పి. డబ్ల్యు. డి. 11-11-44, రెడ్ హిల్సు, హైదరాబాద్, వారి ఆఫీసులో హాజరుపరచి పొందవచ్చును.

సీలు వేయబడిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ 17-2-60 సాయంత్రము 3 గంటలు. టెండర్లు అదేరోజు దినపు వంతికము జారుచే తెరువబడును.

టెండరు షెడ్యూల్లు 16-2-60 పా॥ 5 గంటలవరకు అమ్మబడును.

(ఎం. ఎ. సత్తార్)
ఎలెక్ట్రికల్ యింజనీరు (GL)

మెర్లపాలెం పాఠశాల భవనం ప్రారంభోత్సవం

గుంటూరు, ఫిబ్రవరి 3 : కొత్తపేట తాలూకా మెర్లపాలెం గ్రామంలో కొత్తగా పరిషత్ ప్రాథమిక పాఠశాల యేర్పాటైనది. ఆపాఠశాల భవనానికి విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు కిందటిసారి 24 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ్యుడు శ్రీ సుబ్బరాజు, మెర్లపాలెం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ మెర్లి నరసింహం, కొత్తపేట అభివృద్ధిశాఖోద్యోగులు శ్రీ బాలకృష్ణమూర్తి, అగ్నిహోత్రి కర్మగారాలు ప్రాయోజకం చెప్పారు. విద్యార్థులకు మంత్రి నీళ్ళిచ్చారు. (స్వ. వి.)

సాంకేతికి
E.D.S. & SONS.
P.B.NO.324, MADRAS.2

మదరాసు రేసులు
1959-60
(S.I.T.C. రేసింగు రూల్సుప్రకారం)
ఆదివారం - 7-2-60
పర్దారిమిడి కిప్, ది బొంబిలి కప్.
ది H.H. నవాబ్ గులామ్‌మహమద్ అలీ ఖాన్; బహదూర్ మెమోరియల్ కిప్
ఆదివారం 14-2-60
బెంగుళూరు కప్
ఓనర్స్ అండ్ ట్రెయినర్స్ కప్

అమ్మకము

ఒక టన్ను జర్మన్ బస్ ప్లాంట్ సా. 13,000 కూలిత్రియు. వివరములకు: ప్రతిభ జనరల్ ట్రేడింగ్ కంపెనీ, ఏంజెట్లు, ఫోర్డుసన్ మేజర్ డివిల్ ట్రాక్టర్లు, ఎలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్రకటన

1959-60 సం॥రమునకు నందిలూరు పంచాయితీ స్వీపర్లకు, రైటర్లకు డ్రెస్సులు సప్లయి చేయగోరువారు సీలు చేసిన టెండర్లు 17-2-60 తేదీ సాయంత్రము 4 గం॥లవరకు శ్రీ ఎగ్జిక్యూటివ్ అథారిటిగారికి పంపుకొనవచ్చును. డ్రెస్సు వివరములు, టెండరు కండీషన్లు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. (సం) జి. వీరారెడ్డి, బి.ఎ., కడప (జిల్లా.) ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. 2-2-60. నందిలూరు పంచాయితీ.

టెండర్లు

కర్నూలుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు మంచినీటికు కల్లు సామానులు సప్లయిచేయుటకు 15-2-60 తేదీ పా॥ 4 గం॥లవరకు సీలు టెండర్లు కోరడమైనది. టెండరు వరతులు, టెండరు ఫారములు, సామానుల జాబితా తదితర వివరములు కౌంసిలవారు రు 2-18 పై॥ జిల్లా పరిషత్తుకు చెల్లించి నిగ్గు నామా వ్రాయబడిన పోస్టలు కవరుతో అర్జీలు పెట్టుకొన్నయెడల పంపబడును.

(సం) బి. నరసింగరావు,
కర్నూలు. సెక్రటరి.
తేది 30-1-60. జిల్లా పరిషత్తు ఆఫీసు.

ప్రకటన

రాయలసీమ వ్యాపారస్థుల మహాసభ, అనంతపురం

అనంతపురంలో 7-2-60 తేదీలలో పై మహాసభ జరుపుటకు నిశ్చయించి యుండెరి. ప్రకృతము హైదరాబాదులో శెల్టుటాప్సు అడ్వైజరీ కమిటీ సమావేశములు ఈ నెల 5-6 తేదీలు ఉండెడం వల్లను, అనేకమంది వ్యాపారస్థులు హైదరాబాదుకు ఈ సందర్భములో వెళ్ళవలసిన ఆవశ్యకతి ఉండెనగునను, పై సమావేశము తేదీ పొడిగించవలెనని అనేకుల నుండి కోరికలు రావడం వలన పై సమావేశము వాయిదా వేయబడినది. ఏ తేదీ మహాసభి సమావేశము జరుగునది ముందుకు ప్రకటించబడును. గొంగడివామప్ప, కార్యదర్శి. అనంతపురంజిల్లా పిన్సు అండ్ ఆయిల్ మిల్లర్సు అసోసియేషన్.

ది ఈస్టర్న్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

మద్రాసు-నాగపట్నం/ట్రైయిట్స్

S. S. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

మద్రాసునుండి 6-2-60 తేదినను నాగపట్నంనుండి 7-2-60 తేదీనను పై నౌక ప్రయాణానికి పోవును.

మద్రాసులో నౌక యెక్కి యేర్పాట్లు ఉ॥11-30నుండి బార్తుక్యలో ప్రారంభిస్తుంది. నౌక సా॥ 4 గం॥లకు రేవువదలి పోవును.

నవరింపబడిన కరెన్సీ రెగులేషను విషయము (వయాణీకులయెడలకు ప్రత్యేకముగా తెలుపుచున్నది. ఇండియానుండి ఇతర దేశాలకు తీసికొని పోవుటకు లేక ఇతరదేశాలనుండిఇండియాకు తెచ్చుటకు (వయాణీకుల వద్ద రు. 75/-లు లేక దానికి సమానమైన విదేశీ కరెన్సీకి మించియుండకూడదు. ఈ నోటిఫికేషన్ కాపీని మా ఆఫీసులో చూడవచ్చును.

ఏజెంట్లు:
కే. పి. వి. మేక్ మహమద్ కాదర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1
ఫోన్: 4972. తంతి: "Eastshipco"

క్రీడారంగం

వెస్టిండీస్‌పై ఇంగ్లండు గెలుపు

రెండవ ఇన్నింగ్స్‌లో రోహన్ కన్హాయ్‌చే 110 పరుగులు

పోర్టు ఆఫ్ స్పెయిన్ (ట్రినిడాడ్), ఫిబ్రవరి 3 : ఇక్కడ సాగుతున్న రెండవ టెస్టులో ఆఖరిరోజు నేడు ఇంగ్లండు జట్టు 256 పరుగులు తేడాతో వెస్టిండీస్‌ను ఓడించినది.

వెస్ట్ ఇండీస్ జట్టు నేడు రెండవ ఇన్నింగ్సులో 244 పరుగులకు అవుటు అయినది. ఇంకా సుమారు రెండుగంటల వ్యవధి ఉండగానే ఆట సమాప్తమైనది.

బార్బడాస్‌లో జరిగిన మొదటి టెస్టు డ్రా అయినది.

గతిహాసుంకాలం ఆట ముగిసేసరికి వెస్ట్ ఇండీస్ జట్టు రెండవ ఇన్నింగ్సులో రెండువికెట్లనష్టానికి 184 పరుగులు చేసినది, అప్పటికి రోహన్ కన్హాయ్, గార్‌ఫీల్డ్ సోబర్స్ బాట్ చేస్తున్నారు. ఈ ఉదయం ఇంగ్లండు ఫాస్ట్ బౌలర్లు ఫ్రెడ్డీ ట్రూమన్, బ్రియాన్ స్టాథామ్ చెరొక వికెట్ తీసుకొన్నారు. అవుటు అయినవారు సోబర్స్, ఫ్రాంక్ వోరెల్. దానితో ఇంగ్లండు గెలుపొందు స్థితి ఏర్పడినది. సోబర్స్ 31 పరుగులు చేశారు. వోరెల్ ఒక్క పరుగు కూడా చేయలేదు.

అపరాహ్నం రోహన్ కన్హాయ్‌ను డెక్ స్టర్ అవుటుచేయడంతో ఇంగ్లండు గెలుపొందడానికి ఉన్న ఆఖరి ప్రతిబంధకం తొలగిపోయినది. కన్హాయ్ విశేషమైన పట్టుదలతో సామర్థ్యంతో మొత్తం 6 గం॥ 18 నిమిషాల బాట్ చేశారు. ఒక 'సిక్స్' 19 బౌండరీలు కొట్టారు. ఇంగ్లండుతో టెస్ట్ మాచీలలో కన్హాయ్ 100 పరుగులకు మించి చేయడం ఇదే మొదటి పర్యాయం.

స్కోరు వివరాలు: ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు—382 (కే. బారింగ్టన్ 121, ఎమ్. కే. స్మిత్ 108) వెస్ట్ ఇండీస్ మొదటి ఇన్నింగ్సు—112 (అలెగ్జాండర్ 28; ట్రూమన్ 25 పరుగులకు 5, స్టాథామ్ 42 పరుగులకు 3) ఇంగ్లండు జట్టు 9 వికెట్ల నష్టానికి 280 పరుగులు చేసి రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించినది. (కే. బారింగ్టన్ 49, ఆర్. ఇల్లింగ్ వర్త్ 41 నాట్ అవుటు)

వెస్ట్ ఇండీస్ రెండవ ఇన్నింగ్సు—

హంట్ (అలెన్)	47.
హాలమన్ (అలెన్)	9.
కన్హాయ్ (డెక్ స్టర్)	110.
సోబర్స్ (ట్రూమన్)	31.
వోరెల్ (స్టాథామ్)	0.
బుధర్ (స్టాథామ్)	9.
అలెగ్జాండర్ (అలెన్)	7.
రామదిన్ (డెక్ స్టర్)	0.
సింగ్ (బారింగ్టన్)	11.
హాల్ (నాట్ అవుటు)	0.
వాట్సన్ (బారింగ్టన్)	0.
ఎక్స్‌ట్రా	20.
మొత్తం	244.

వికెట్లు నష్టమైన దశలు: 1-29, 2-107, 3-158, 4-159, 5-188, 6-222 7-222, 8-244.

బౌలింగ్ వివరాలు:

స్టాథామ్	25-12-44-2
ట్రూమన్	19-9-44-1
అలెన్	31-13-57-3
ఇల్లింగ్ వర్త్	28-14-38-0
బారింగ్టన్	256-13-84-2
డెక్ స్టర్	6-3-7-2

అధారంగా సెంటర్ బాట్ అవకతగొలుచేశారు.

జాతీయహాకీ పోటీలు

కలకత్తా, ఫిబ్రవరి 3: జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు ఇక్కడ ఫిబ్రవరి 9వ తేదీని ప్రారంభం కావలసి ఉన్నవి. ఈ పోటీలు ప్రారంభించే తేదీని ఇప్పటికి రెండు పర్యాయాలు వాయిదా వేయవలసి వచ్చినది. మరొక సారి కూడా ఆ తేదీ వాయిదా పడే స్థితి ఏర్పడినది.

ఫిబ్రవరి 12వ భోపాల్ మహారాష్ట్ర జట్లకు పోటి జరగవలసి ఉన్నది. కాని 14 లోగా జట్టును పంపడం సాధ్యం కాదని రుహాష్ట్ర సంఘం తెలియపరిచినది. ఫిబ్రవరి 10-వ తేదిని బీహార్ లో పోటీలో పాల్గొనవలసిన ఆంధ్ర జట్టు కూడా ఆ తేదీకి కలకత్తా చేరుకొనడం సాధ్యం కాదని తెలియజేసినది.

ఇంకా ఈ పోటీలను తిరిగి వాయిదా చేయడానికి అంగీకరించలేమంటూ బెంగాల్ హాకీ సంఘంవారు భారతహాకీ సమాఖ్యకు తంతి ద్వారా తెలియపరిచారు.

వాయిదాకోరుతూ రాష్ట్రసంఘాలు పంపే విజ్ఞప్తులు పరిశీలించడానికి నిర్ణయం జరపడానికి భారతి సమాఖ్య కార్యదర్శి శ్రీ సయూకివన్ వెంటనే కలకత్తా రావాలని కూడా బెంగాల్ సంఘం కోరినది.

ఢిల్లీలో జాతీయ క్రీడల పోటీలు జరుగనున్న కారణంచేత జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ టూర్నమెంటును ఇంకా వాయిదా వేయ వీలులేదని బెంగాల్ సంఘం కార్యదర్శి శ్రీ పంకజ్ గుప్తా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఫుట్‌బాల్ ఫైనల్‌లో ఆంధ్రపోలీస్ గెలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: అఖిలభారత పోలీసు వ్యాయామక్రీడల పోటీలలో బాలురవిభాగపు నేడు ఫుట్ బాల్ ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ జట్టు ఒక్క గోలుతో పంజాబ్ పోలీసును ఓడించినది. ఆంధ్రజట్టు క్రిందటి ఏడాదికూడా ఈ ఛాంపియన్‌షిప్ గెలిచినది. పోటి ఫైనల్ లో ఆంధ్ర పోలీస్ తిరుపుయాసఫ్‌ఖాన్ గోలుచేశారు.

పంజాబ్ పోలీసు జట్టు 45½ పాయింట్లు సంపాదించి జిమ్నాస్టిక్స్ టీమ్ ఛాంపియన్‌షిప్ గెలిచినది. బీహార్ జట్టు 28½ పాయింట్లతో రెండవస్థానం ఆక్రమించినది. రణజిత్ సింగ్ (పంజాబ్) జిమ్నాస్టులు అందరిలో ప్రథముడని నిర్ణయించారు.

ఫుట్ బాల్, జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్స్ గెలిచినవారికి కేంద్ర రక్షణ శాఖ సహాయ డైరెక్టరు శ్రీ బి. ఆర్. మల్లిక్ బహుమతులు పంచిపెట్టారు.

లలిత కళలకు ప్రత్యేక మంత్రి

పద్మశ్రీ స్థానం సూచన

తెనాలి, జనవరి 29 : నాటక, నాట్యకళలవంటి లలిత కళల అభ్యున్నతికి ప్రత్యేక మంత్రిత్వశాఖ అవసరమని సురభి నాట్యమండలి 20 వ వార్షికోత్సవాలను ప్రారంభించుతూ పద్మశ్రీ స్థానం నరసింహారావు అన్నారు. సభకు విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు అధ్యక్షత వహించారు.

ప్రముఖ సంగీత నాటక అకాడెమి సభ్యుడు శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ అలపాటి వెంకట్రామయ్య, కాసన పరిషత్తు సభ్యుడు శ్రీ వి. సత్యనారాయణరావు, శ్రీ నోరి నరసింహశాస్త్రి మొదలైన వారు సభకు విచ్చారు.

సురభి నాట్యమండలి తిరుపున శ్రీ ఎ. నాగేశ్వరరావు, కాందా విజయ నాట్యమండలి, వెంకటేశ్వర నాట్యమండలి, విజయ నాట్యమండలి, గోవర్ధన నాట్యమండలి, న్యూ పూర్ణానంద మెట్రిక్ కంపెనీ, మార్కండేయ నాట్యమండలి, శ్రీరామ సత్యనారాయణ మండలి, గజపతి నాట్యమండలి సభ్యులు సుంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ జి. రామమూర్తి నాగేశ్వరకవి, వేద ప్రవచనం తిరువాతి మంత్రి శ్రీ పట్టాభి రామారావు సురభి నాట్యమండలి కృషిని ప్రశంసించారు. ఒక్కొక్క నటుడు ఒక్కొక్క పాత్రను నటించడంలో ప్రత్యేకత పుణ్యం సంపాదించే పద్ధతి నాటకం కొనసాగుతుందని శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు అధ్యక్షత వహించారు.

ఆ తరువాత కీ॥ శే॥ శ్రీ గోవిందరాయని చిత్రపటాన్ని శ్రీ స్థానం నరసింహారావు ఆవిష్కరించారు.

"నాట్యశాస్త్రం" గ్రంథకర్త శ్రీ పి. ఎస్. ఆర్. అప్పారావుకు సురభి నాట్యమండలి తిరుపున పండితి శాలువా తో 116 లూ శ్రీ ఎ. నాగేశ్వరరావు బహూకరించారు.

సురభి నాట్యమండలి తరపున శ్రీ వెంకటప్పయ్యకూ, చిత్రపటం తయారు చేసిన కళాకారుడు శ్రీ కోటేశ్వర రావుకూ, గాయకులు గోవిందయ్య, జి. రామమూర్తి గారలకు కూడా సన్మానం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకటకృష్ణ కర్మ వందన సమర్పణ చేశారు.

శ్రీ డి. వి. సుబ్బారావు గారి స్థానంలో ప్రముఖ సంగీత నాటక-అకాడెమి సభ్యుడుగా సురభి మండలి నటుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు నియమితులైనారని విద్యామంత్రి ప్రకటించారు. (స్వ. వి.)

కీ. శే. చల్లా దొరయ్య

పెద్దాపురం, ఫిబ్రవరి 4: పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు, పంచాయితీ కోర్టు మాజీ అధ్యక్షులు, ప్రస్తుత పురపాలక సంఘ సభ్యులు అయిన శ్రీ చల్లా దొరయ్య నిన్న పాయంత్రం స్వర్గస్థులైనారు. (స్వ. వి.)

ఒంగోలులో నీటి ఎద్దడి

ఒంగోలు, ఫిబ్రవరి 1: మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం యేదో చేస్తాండిగదా అనే సంతృప్తి నీటి ఎద్దడి ఇబ్బందిని ఒంగోలు పౌరులు భరిస్తున్నారు. దొరికేకాడ్లనుంచి నీళ్లు తీసుకుపోతున్న వారు వందల సంఖ్యలో ఉంటున్నారు. సంఘర్షణలు జరగకుండా పోలీసులు కాపలా ఉంటున్నారు.

కేంద్ర ఉప మంత్రికి వీడ్కోలు

ఒంగోలు, ఫిబ్రవరి 1: కాసన పట్యుడు డాక్టరు బి. వి. ఎల్. నారాయణ, గోల్టర్ క్లబ్ కార్యదర్శి శ్రీ ఎన్. పార్థసారథి. శ్రీయుతులు టి. ఎల్. నరసింహస్వామి, జి. సత్యనారాయణ, పి. వెంకయ్యగారలు సంగం జాగర్లమూడిలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ రఘురామయ్యను కలుసుకుని ఒంగోలులో మంచినీటి ఎద్దడి సంగతిని వివరించి శాశ్వతమైన పద్ధతిలో వేసేందుకు ఉపయోగపడే గొట్టాలను వెంటనే సప్లయి చేయించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రమంత్రులతో మాట్లాడి చెయగలిగిన సహాయం తప్పకుండా చేస్తానని శ్రీ రఘురామయ్య హామీ యిచ్చారు. (స్వ. వి.)

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, ఫిబ్రవరి 4: (శ్రీ కోటేశ్వరరావు నీలియ్యగుప్త, ఉప్మాన్ మండి, హైదరాబాదు.)

1 వన్నెబియ్యం	76.00/80.00
2 దోడుబియ్యం	60.50/61.00
3 అప్పుబియ్యం	60.00/61.00
4 19 పంబరు బియ్యం	62.50/68
5 గొట్టెబియ్యం	62/63.50
6 నెం. 24 బియ్యం	58.00
7 ఎస్. కే. కే. బియ్యం	74/75
8 కుసుమబియ్యం	74/76
9 కే. 12 బియ్యం	65/66
10 ఢిల్లిభోగాలుబియ్యం	68/69
11 తెల్లజొన్నలు	46/53.00
12 దాళ్లిజొన్నలు	40/42.00
13 పచ్చిజొన్నలు	48.50
14 పసుపు	104/115
15 కందులు	56.75/57
16 ఎర్రకందులు	43/46.37
17 పెసలు	48.25/50
18 మినుములు	50.00/54
19 లంకలు	
20 శెనగలు	50/55
21 ఉలవలు	37.50
22 శెల్లము	56/57.00
23 మిర్చి	190/240
24 చింతపండు	80/120
25 ఉల్లిగడ్డ	15.00/23.50
26 గోధుమలు	80/98
27 ఎర్రగోధుమలు	70/75
28 మక్కగోధుమలు	80.00
29 కుసుమలు	61/62
30 నువ్వులు	100/105
31 ఇలాతిపలకు చిన్నది	70/71.50
32 ఇలాతిపలకు పెద్దది	104
33 ఆముదాలు	71/73.25
34 పత్తిగింజలు	38.00/44.00
35 నూలు 12 కేర్లు	19.00
36 పెద్ద కందిప్పు	78/88
37 చిన్న కందిప్పు	65/66
38 మినప్పప్పు	71/72.00
39 పెసరపప్పు	68/70
40 శనగపప్పు	59/60
41 పీరకిసగపప్పు	75/76
42 లంకపప్పు	44/46
43 ఫనియాలు	90.00/105.00
44 ఇలాతికాయ	71.00

బంగారు మార్కెట్

హైదరాబాదు, ఫిబ్రవరి 4: శ్రీపమద్రాసు రాఘవులు గారి దంద్రయ్య, వెండి బంగారంవర్తకులు, పద్మియాంబరీ బజారు, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4590.

1. బంగారం	130-00
2. అశోక చిహ్నాలు	130-25
3. వజరము	88-50
4. వెండి 100తులాలు	218-50
5. చిల్లర తులం	2-17

మద్రాసు

మద్రాసు, ఫిబ్రవరి 4:

వజరము (చిల్లరధర)	రు. 85-0-0
మైసూరు బంగారం	రు. 131-8-0
సూరాట్ బంగారం	రు. 129-12-0
వెండిడిమ్మీలు రెడీ (100తు)	215-0-0
వెండి చిల్లరధర (తులం)	2-3-0

ఆముదం

500 పౌ॥ తిరుపత్తూరు 84

వేరుశనగ నూనె

(500 పౌనుల బాటుపై 1 శే)

మద్రాసు గిడ్డంగిలిచ్చిన చిల్లరగా

ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ	రూ. 895

వేరుశనగపప్పు

(581 పౌనుల బాటుపై 1-శే)

(ఎండికొలపు వేరుశనగపంటు)

ఆపిన్నట్స్ కొత్తది	200-205

కొబ్బరినూనె

(87 పౌనుల పెబ్బా 1-శే)

క్విలన్ యం. యస్.	రూ 43.00
ఆశోక్	రూ 41.50
రాజా	రూ 41.50

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు – ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు – ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

శనివారం, ఫిబ్రవరి 6

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-0 తె. వా. 7-15 విజయవాడలో 7-45 సంగీత శిక్షణ 8-30 బాలానందం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-0 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 లలిత సంగీత 2-0 వయోలిన్ 2.10 ఉ. వా. 2-20 బొమ్మరిల్లు (విజయవాడ నుండి రిలే) 3-0 వాతావరణ సూచన.

సా॥ 6-0 స్థానిక (ప్రకటనలు 6-5 ప్రాం. వా. 6-15 'నవరత్నాలు' 7-15 ఘజల్ 7-30 వార్తా చిత్రాల సమీక్ష (విజయవాడనుండి రిలే) 7-40 ప్రసంగము (ఉర్దూ) 7-50 శ్రోతల ఉత్తరులకు జవాబులు 8-0 ఆంగ్ల ప్రసంగం 8-15 వయోలిన్ 8-30 ఢిల్లీనుంచి రిలే. 8-40 విరామ సంగీతం 8-45 జాతీయ ప్రసంగ కార్యక్రమము 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బలె 9. ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ బలె 2-10 వయోలిన్ 2-20 ఎ బలె 3. వాతావరణ సూచన.

(60.14 మీటర్లు)

సా॥ 6. ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7. తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎబలె 7-40 లలిత సంగీత 7-50 ఎ బలె 9-15 హాస్యకథల 8: (నాటిక) 9-30 ఎ బలె 11. వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6.35 వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని, 7-15 ఎస్. ప్రభావతి, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 1-00 వనితావాణి, 1-30 లలిత సంగీతం, 2-00 పిల్లలకు సంగీత శిక్షణ, 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రస

పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

నికరలాభం 89 లక్షలు

ఢిల్లీ, ఫిబ్రవరి 8: 1959 డిసెంబరు 31 నా అంతిమైన సంవత్సరం పంజాబ్ నేషనల్ బ్యాంకు నిర్వహణ పంతొమ్మిదో కరముగావుంటూ డిపాజిట్లు ఆస్తిలో పంవత్సరముకంటె 11 కోట్లు పెరిగి రు. 140 కోట్లు దాటింది. ఎంప్లాయీస్ గ్రాట్యుయిటీఫండ్ ట్రస్టుకు ఆరంతుకు ఖర్చులక్రింద రు. 11.99 లక్షలు ప్రత్యేకించిన తరువాత నికరలాభం రు. 4.48 లక్షలు కలుపుకొని 1959 లో నికరలాభము 88 లక్షల 68 వేల రూపాయలు చేరింది. వాటా ఒకటెంటికి ఒకరూపాయి చొప్పున డివిడెండు ఇచ్చేనిమిత్తము ఇదివరకే రు. 12.50 లక్షలు వినియోగించారు. మిగిలిన రు. 76.18 లక్షలలో రు. 17.50 లక్షలు ఆదాయంపన్ను క్రింద రిజర్వునిధి రు. 17 లక్షలు, పిల్లందికి బోనసుక్రింద రు. 25 లక్షలు, దానాలకొరకు ఒకలక్ష కేటాయించాలని డైరెక్టర్లు తీర్మానించారు. వాటాకు ఒకరూపాయి చొప్పున డివిడెండు ఇచ్చేందు కు రు. 12.50 లక్షలు కేటాయించారు.

శ్రీ రాజగోపాలన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2. అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరించేందుకై సమాచారశాఖ మంత్రికి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ తన పదవికి రాజీనామా యిచ్చినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

తిరుపతి పరిసరాల్లో కలరా

యాత్రికులకు హెచ్చరిక

తిరుపతి, ఫిబ్రవరి 8: తిరుపతినిని పాలిటీ, దాని పరిసరగ్రామాల్లో కలరా వ్యాధి వ్యాపించివుందని అందువలన తిరుపతి వచ్చేవారుకు నీసంవారంగా జలుబుమందు గానీ కలరా నిరోధకటీకాలు వేయించుకోవలసిందిగా యాత్రికులకు ప్రజారోగ్య అసిస్టెంటు డైరెక్టరు డాక్టరు యం. వల్లభరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

జమలాపురం దేవాలయం

నిర్వహణప్రభుత్వానికి మారేసూచన

ఖమ్మం మెట్టు, ఫిబ్రవరి 1: యర్రుపాలెం మండలంలోని జమలాపురం దేవాలయ నిర్వహణను ప్రభుత్వస్వాధీనం చేసుకోవాలని నిశ్చయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అన్నవరం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం జిల్లాలో అతిప్రాచీనమూ, కళాత్మకమైన దేవాలయాలలో అది ముఖ్యమైనది. ఆదాయంకూడా బాగా ఉన్నది.

వారం వారం వేలాది యాత్రికులు కొబ్బరికాయలు కొట్టుతూంటారు. ఆ దేవాలయానికి పరులున మార్గందానీ, యాత్రికులు బస చెసి దిగుబాయాలగానీ లేవు. అయినా ప్రతినెలవారం రెండెడు జాతరమీద వేలమందివెళ్ళి మొక్కుబళ్లు చెల్లించి పోతూంటారు. స్వామి నిత్యపైదేవ్యాల కోసం చాలా భూములు ఉన్నవి. యాత్రికులవల్లకూడా బాగా వేలాదాయంవస్తుంది.

దేవాలయాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత మతిచి కోడ్డు వేయించి. యాత్రికుల ఉపయోగానికి ఒకటి రెండు సత్రాలనూ, మంచినీటి బావులనూ నిర్మిస్తుంటవు. పాఠశాలనీ, ఆసుపత్రికూ యీజిల్లాలో భద్రాచలం దేవాలయం తరువాతి జమలాపురం దేవాలయం పెద్దది అవుతుంది. (స్వ. వి)

హర్తాళుకు కాకినాడ వర్తకుల నిర్ణయం

కాకినాడ, ఫిబ్రవరి 1: అమ్మకం పన్ను సవరణబిల్లుకు నిరసనగా ఈనెల 4 వ హర్తాళు జరపాలని వర్తక సంఘాల సమాఖ్య నిశ్చయించింది. శ్రీ దేవతి రామమోహనరావు అధ్యక్షతతో సమావేశం జరిగింది.

అధ్యక్షులు ప్రసంగిస్తూ ఈ సవరణబిల్లు రాజ్యాంగంప్రసాదించే ప్రాథమిక హక్కులకు విరుద్ధమనీ, దీనినిఉపసంహరించాలనీ కోరారు. వర్తకులు ఎట్టి త్యాగాలకయినా సిద్ధపడాలని సూచించారు. శ్రీ ఏలేటి నారాయణమూర్తి, శ్రీ బచ్చు సత్యనారాయణరావు, జి. బాలయ్య చౌదరి, చిట్టూరి అప్పలరాజు, డి. యస్. శేషారావు, కొలేపు గంగయ్య, దాసరి సుబ్బారావుగారలు ప్రసంగించారు. శ్రీ వెంకటనారాయణ శ్రేష్ఠి వందనసమర్పించారు.

రష్యాలో టాగూర్ శతవార్షిక జయంతి

కలకత్తా, ఫిబ్రవరి 2: సోవియెట్ ప్రభుత్వ ఉపప్రధాని శ్రీ ఎస్. ఆర్. కోజ్లోవ్ నేతృత్వాన పారిపత్యాన్ పనిలో ప్రసంగిస్తూ మహాకవి రవీంద్రుని శతవార్షిక జయంతిని సోవియెట్ ప్రజలు ఉత్సాహ సంరంభాలతో జరుపగలరన్నారు. రవీంద్రుడు ప్రజలలో మైత్రిని ప్రబోధించి సంస్కృతి ప్రజాస్వేచ్ఛ లాంఛనను బలపరచిన కవీంద్రుడన్నారు. ఆయన సోవియెట్ యూనియన్ ఆప్తమిత్రుడని కూడా పొగడ్తారు.



నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా ఇటీవల భారతదేశంలో పర్యటించినప్పుడు జయపూర్‌లో అంబర్ భవనం దర్శించారు.

భారతరిపబ్లిక్ దినోత్సవాలు

రమణక్కపేట

శ్రీ పోగుల శంకరరావు అధ్యక్షతన బహిరంగ సమావేశం జరిగింది. బాల బాలికలు జాతీయగీతంపాడారు. శ్రీ శంకరరావు జండా ప్రతిష్ఠాపన గావించారు. శ్రీ వేముల లక్ష్మయ్య, శ్రీ కొండపేటి నాగేశ్వరరావు రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యతనుగూర్చి మాట్లాడారు. శ్రీ నాగాంజ మోహనరావు వందనములతో సమావేశము ముగిసినది.

కాశీబుగ్గ

పంచాయతీ కార్యాలయ ఆవరణలో పిల్లలు జాతీయగీతము పాడగా పంచాయితీ అధ్యక్షులు శ్రీ కోటేశ్వర గుప్త జాతీయపతాకము నెగురవేశారు ఉపాధ్యాయులు పిల్లలకు మిఠాయిపంచి పెట్టారు.

విజయవాడ

పరకశుమస్తాసంఘ కార్యాలయములో రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున శ్రీ నమశ్శివాయరాజ్య ద్వీజము ఆవిష్కరించారు. శ్రీ కుజ్జారి సింహాచలం అధ్యక్షతన జరిగిన సభలో శ్రీవంబూగు మంజూరిరావు, శ్రీ జి. ఎస్ శంకరావు, పుష్పగుచ్ఛాలు పంచారు. సుగ్గల అంజనేయులు గారు మిఠాయి పంచారు. శ్రీ బాలాజీ అప్పారావు వందన సమర్పణలో సభ ముగిసినది.

రాత్రి కార్మిక సంక్షేమ సంఘం వారు సినిమా కార్యక్రమము నిర్వహించారు.

ఆర్ అనంతపురం

ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన రిపబ్లిక్ దినోత్సవము జరిగినది.

శ్రీశివానందమూర్తి పతాకారోహణ తిరుగుర్చి వివరించారు. శ్రీమతి గేదు, శ్రీ నాగరాజరావు, శ్రీ డి. నరహరి శాస్త్రి మొదలగువారు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి విరాళముతో బాలురకు తినుబండారములు పంచిపెట్టారు.

ద్రోణాదుల

ప్రాథమిక పాఠశాల ఆవరణలో పంచాయితీ అధ్యక్షులు శ్రీ పెంటేల వీరాస్వామి జాతీయ పతాకమును ఎగురవేశారు.

హాయంత్రం గ్రామ పెద్దలలో జాతీయ పతాకమును ఊరేగించారు. నెహ్రూ విగ్రహమువద్ద పంచాయతీ అధ్యక్షులు అధ్యక్షతన. బహిరంగ సభ జరిగినది. రిపబ్లిక్ దినోత్సవం గురించి పాఠశాల అభివృద్ధిని గురించి, ఉపాధ్యాయులు. వాకుకూచి శ్రీరాములు. కూరపాటి పుల్లయ్య వాకుకూచి వెంకటకృష్ణయ్యగారలు ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయులు వాకుకూచి లక్ష్మీ గణపతిశాస్త్రిగారు అంతిమ వ్యాసము చేశారు. బాల బాలికలకు మిఠాయి పంచారు.

తణుకు

తాలూకా ఆఫీసువద్ద మహమ్మద్గారు నీలిన పాఠశాలగారు పతాకాన్ని ఎగురవేశారు. పురమందిరములో శ్రీ వాడపాటి విశ్వేశ్వరరావు, బహుభాషా పాఠక పాఠశాలలో శ్రీ కరిపుల్లయ్య నాయుడు, పంచాయితీ ఆఫీసులో అధ్యక్షులు శ్రీ నుళ్ళిపూడి హరిశ్చంద్రప్రసాద్, స్త్రీ సమాజములో శ్రీమతి పసులపల్లి సత్యవతి మ్మ, బాలికా హైస్కూలులో శ్రీమతి జి. శకుంతలాదేవి. జెండాలు ఎగురవేశారు.

తాలూకా ఆఫీసులో ఉదయం శ్రీ నుళ్ళిపూడి హరిశ్చంద్రప్రసాద్ అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. రియుతులు పానుకొల్లు రమణరావు, సంబేటి సుబ్బారావు, యర్రంపల్లి శేషగిరిరావు సభ్యులు ప్రసంగించారు. అనంతరం పాఠశాలలో గెల్చినవారికి జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కొత్తి సుబ్రహ్మణ్యేశ్వరిదేవి బహుమతులు పంచారు.

రాత్రి ఫ్రెండ్స్ యూనియన్ వారి ఆధ్వర్యమున శ్రీ నిడదవోలు నృత్యాంగనా జయరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రియుతులు దేవరకొండ బాలగంగాధర తిలక్ తీనిరామారావు, వంక సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. మధ్యాహ్నం క్లబ్బు తరపున పురప్రముఖులకు క్లబ్బు సభ్యులు లేనీటికి విందుచేశారు. సభా సంతరం సైనిక ప్రదర్శనములు. "పల్లెటూరి" వారిచే ప్రదర్శింపబడినవి.

హైదరాబాదు

ఫిల్కాలాలోని ఆంధ్ర సరస్వతీ బాలికా పాఠశాలలో శ్రీ కోదాపు చిదంబరయ్య పతాకోత్సవం గావించారు. బాలికలు నృత్య, వినోద ప్రదర్శనలు చేశారు. పాఠశాల అభివృద్ధికి శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం చేస్తున్న కృషిని వక్తలు ప్రశంసించారు.

రెడ్డి గూడెం

శ్రీ ఆరవల్లి పార్థసారథి స్వామి జెండా ప్రతిష్ఠచేశారు. శ్రీ జి. సర్వేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ డి. వెంకటరత్నం, యన్. అదం, జి. చెన్నారెడ్డి, గారలు ఉపన్యసించారు.

ప్రాథమిక పాఠశాలలో శ్రీ పి. వి. నరసారెడ్డి జెండా ప్రతిష్ఠాపన గావించారు. శ్రీ పి. వెంకటేశ్వరరావు ఫలహారాలు పంచారు.

నిజామాబాదు

కుమారి గల్లీవద్ద శ్రీ కె. వి. గంగాధర్ పతాకోత్సవం గావించారు. రాత్రి వినోద ప్రదర్శనలు జరిగినవి. "నవ" మండల కాంగ్రెసు కార్యకర్తలు చేసిన ఏర్పాట్లను ప్రజలు ప్రశంసించారు. శ్రీ గంగాధర్ బహుమతులు పంచారు.

మార్కాపురం

గాంధీ మైదానంలో డిస్ట్రిక్టు ముసబు శ్రీ యం. వాసుదేవరావు పతాకం ఎగురవేశారు. పాయింత్రం శ్రీ పి. సుబ్బరామయ్య అధ్యక్షతన సభజరిగింది. రియుతులు కె. నారాయణరావు, బి. వెంకటేశ్వర్లు, సూర్యనారాయణశర్మ, మహమ్మద్ ఇస్మాయిల్, టి. వి. సుబ్బయ్య, యస్. నారాయణ, ప్రసంగించారు. ఆటలపోటీలలో గెలుపొందినవారికి శ్రీ పి. సుబ్బరామయ్య బహుమతులు పంచారు. నాటక ప్రదర్శనానంతరం శ్రీ సూర్యనారాయణ వందన సమర్పించారు.

తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ జి. వి. రమణ పతాకం ఎగురవేశారు. శ్రీ అలవాల వెంకట సుబ్బయ్య, టి. వి. సుబ్బయ్య. ఇనుపగొళ్ళి అప్పయ్య, జి. వి. రమణ, గారలు ఉపన్యసించారు.

ముదిగుబ్బ

జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సభకు శ్రీ కె. రామయ్య అధ్యక్షతన వహించారు. రియుతులు అహమదుల్లాఖాన్, పి. జగన్నాథరావు, కుమారి వినులమ్మ, ప్రసంగించారు. శ్రీ యస్. వాగిరెడ్డి వందనసమర్పించారు.

జి మ్మూరు

జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాలలో శ్రీ పంపర లక్ష్మీనారాయణ పతాకం ఎగురవేశారు. శ్రీ పి. విశ్వేశ్వరుడు ప్రసంగించారు.

కలపర్రు

శ్రీ వి. శ్రీకృష్ణమూర్తి పతాకం వందనం గావించారు. శ్రీమతి చేరిపల్ల అన్నపూర్ణమ్మ ప్రసంగించారు. శ్రీమతి బి. రాధాబాయి వందన సమర్పించారు.

"అవగ్న దేశిక" బిరుదు ప్రదానం

పరవస్తు రావుపేట, జనవరి 26: రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో తిలక్ జీవన్ రాగ్ రిపబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బొగ్గరం వంకటదాసుగారికి "అవగ్న దేశిక" బిరుదు ప్రదానం జరిగింది. సభకు శ్రీ కులేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించారు. శ్రీ కె. వెంకటరెడ్డి పతాకావిష్కరణ గావించారు. శ్రీ వంకా సీతారామశాస్త్రి వ్యాసతిపద్యాలు గానం చేశారు. శ్రీ కర్మపురి శేషగిరిరావు, శ్రీ వేదాంతం రామకృష్ణమాచార్యులు, శ్రీ నూతిని సుబ్బారావు ప్రసంగించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఏటా 30 కోట్లపౌన్లవిదేశీద్రవ్యం

ఆకర్షణీయమైన ప్రాజెక్టులకే సహాయం: 5 న జాతీయ అభివృద్ధి మండలి చర్చ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: తృతీయ ప్రణాళికను సిద్ధపరచిన ముసాయిదా (బ్లూప్రింట్)ను గురించి చర్చించే నిమిత్తం, జాతీయ అభివృద్ధిమండలి ఈ నెల 5 వ తేదీనుంచి ఇక్కడ సమావేశం అవుతున్నది. ఈ ప్రణాళికకు అవలంబించవలసిన ఎలాఉండాలి, ఎంతమొత్తం నిర్ణయించాలి. లభ్యమయ్యే పౌనఃపాన్ సామగ్రినిబట్టి ఈ ప్రణాళికను రూపొందించాలా లేక ఈ సాధనసంపత్తికి, ప్రణాళికకు నిర్ణయించే మొత్తానికి నష్టం కొంతిలోటు విడిచిపెట్టాలా, ఈ రెండవపద్ధతి అనుసరిస్తే ఎంతిలోటు విడిచిపెట్టాలి. ఈ లోటును భర్తీ చేయటానికి విధించే అదనపుపన్నులను దేశం ఎంతవరకు భరిస్తుంది, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మోయలేకుండా ఈ లోటు దారి ద్రవ్యవిధానాన్ని ఎంతవరకు ప్రవేశపెట్టవచ్చు— ఈ మొదలైన అంశాలను అన్నిటిని కేంద్ర మంత్రివర్గము, ప్రణాళికా సంఘము ప్రత్యేక సమావేశాలు జరిపి నిర్ణయిస్తుంది. ఇంతవరకు జరిగిన కూడికలనుబట్టి మూడవ ప్రణాళికా కాలంలో భారతదేశానికి ఏటా 30 కోట్ల పౌన్ల పెచిలుకు విదేశీ ద్రవ్యం అవసరం ఉంటుందని తేలింది. ఇకమీదట లభించే విదేశీద్రవ్యం ఒకే మొత్తంగా కాకుండా ప్రాజెక్టువారీగా ఉంటుందనికూడా తేలుస్తున్నది. కాబట్టి విదేశీ సహకారంగానీ సహాయంగానీ కావాలనుకుంటే ప్రణాళికా సంఘం, తగినంత ఆకర్షణీయంగా కనిపించే ప్రాజెక్టులనే ఎన్నిక చేయవలసి ఉంటుంది.

పశుగ్రాసంగా ప్రతిగింజల వాడకం

ప్రచారంకోసం ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాదు, ఫిబ్రవరి 2: గానుగాడిన ప్రతిగింజల పిండిని పశుగ్రాసముగా వాడకమును వ్యవసాయదారులలో ప్రచారము చేయుటకుగాను కేంద్ర నూనె మిత్తాల సంఘము, ఈ సంఘము ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. నీలకంఠరెడ్డి అధ్యక్షతక్రింద ఆరుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి డాక్టరు యం. ఎస్. రంగనాథ అధ్యక్షతన వహించారు. ప్రస్తుతము దేశంలో నెల్లప్రతి గింజను పశుగ్రాసముగా వాడటము ఆచారముగా వుంది.

ప్రతిగింజలలోకంటే గానుగాడిన ప్రతిగింజ పిండిలో పుష్టినిచ్చే పదార్థాలు ఎక్కువగా వుంటాయని కొంతమంది సభ్యులు వ్యక్తం చేశారు. గింజలు బరులుగా పిండిని పశుగ్రాసముగా వాడితే దేశానికి విదేశద్రవ్య ఆర్జనకు కూడా తోడ్పడగలదని భావిస్తున్నారు. అంతేగాక, ఇందువలన విస్తీర్ణమును ఎక్కువ చేయకుండా దిగుబడికు ఉపయోగించే నూనె ఎక్కువ తియ్యగా కాగలదనీ గానుగలకు పని ఏర్పడి ఉద్యోగావకాశములు ఎక్కువ కాగలవని కూడా భావిస్తున్నారు.

కేంద్ర నూనె మిత్తాల సంఘము తాలూకు విక్రయ ఉపసంఘము డాక్టరు రంగనాథ అధ్యక్షతన సమావేశమై సహకార పద్ధతిని తిల ధాన్యాల వ్యాపారం జరుపు ప్రదేశముగా జరుగనలేనంటే ఈ పదార్థాలు లావాదేవి అంతా సహకార సంస్థల పరంగా జరగాలంటూ భారతప్రభుత్వమునుండి అందిన సూచనలనుకూడా పరిశీలించారు.

నూనెగింజల ప్రాసెసింగ్‌ను సహకార పద్ధతిని జరిపించే ముందు పుత్తి దారులకు సరళమైన ధరహామీ ఇవ్వటం అవసరమనీ, ఇందు నిమిత్తము కేంద్రీకృత ప్రాథమిక విక్రయ సంఘాలను ఏర్పాటు చేయడంతో కార్యక్రమాన్ని ఉపక్రమించాలనీ ఉపసంఘము వారు సిఫార్సు చేశారు.

వాయల్ పాడు

గ్రామంలో పశుప్రదర్శనం

చిత్తూరు, ఫిబ్రవరి 2: వాయల్ పాడు గ్రామంలో పశుప్రదర్శనకు జిల్లా పశువైద్య ఉపాధ్యక్షులు శ్రీ వారణాసి రామస్వామి రెడ్డి క్రింద పశువులు 30 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. పశువులకు శ్రీ లక్ష్మీనారాయణ ప్రసాదం చేస్తారు.

ప్రదర్శనకు వచ్చిన పశువులలో మంచివాటిని క్రయుతులు అబ్దుల్ కరీం ఖాన్. ఎస్. వి. రఘురెడ్డి, పద్మనాభిరెడ్డి గారలు నిర్ణయించారు. శ్రీ జి. రామిరెడ్డి ప్రసంగించారు. బహుమతులను డాక్టరు నిరూపాక్షరావు పంచిపెట్టారు. శ్రీ ఎస్. కోదండరామిరెడ్డి ప్రసంగించిన తరువాత శ్రీ రామానుజాచారి వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

హైదరాబాద్ ఫిబ్రవరి 8: కనర్నూలు పర్యటించిన మన్నంగల చిత్తూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కార్య వర్గ సభ్యుల ఎన్నికలను ఫిబ్రవరి 7 నుండి 18 వ తేదీకి వాయిదా వేశారు

విజయవాడ ఆసుపత్రి

కృష్ణాజిల్లాకాంగ్రెసు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 2: ఈ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. అందుకు హర్షం తెలుపుతూ, నగర అవసరాల దృష్ట్యా 500 మంచాలతో ఒక కొత్త ఆసుపత్రిని నిర్మించవలసిందిగా నిన్న ఇక్కడ సమావేశమైన కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘం విజ్ఞప్తిచేసింది.

ఈ విధి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య గృహంలో జరిగింది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షతన వహించారు.

ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెసు మహాసభను ఏప్రిల్ లో యీపట్టణంలో జరుపవలసినదిగా రాష్ట్రీయజనకాంగ్రెసును కోరుతూ మరో తీర్మానం చేశారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక

మార్చి 5-న జాతీయఅభివృద్ధి మండలి పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 8: తృతీయ పంచవర్ష ప్రణాళికను గూర్చి చర్చించే నిమిత్తము జాతీయాభివృద్ధి మండలి మార్చి 5, 6 తేదీలలో న్యూఢిల్లీలో సమావేశమవుతోంది.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రణాళికా సంఘం సభ్యులు పాల్గొంటారు.

తృతీయ ప్రణాళికి క్రింద మొత్తము పెట్టబడిని గూర్చి జాతీయాభివృద్ధి మండలి తుది నిర్ణయానికి వచ్చిన తరువాత రాష్ట్రాలవారీ పెట్టబడి కేటాయింపునిమయమై కేంద్రము, రాష్ట్రాల మధ్య చర్చలు జరుగుతాయి.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనకు ఆంధ్ర రైతులు

విజయవాడ, ఫిబ్రవరి 8: శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచి 800 మంది రైతులు నేటి ఉదయం ఇక్కడనుంచి ప్రత్యేక రైలులో ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన చూసేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. వీరిని ప్రభుత్వం పంపిస్తోంది. మిగతా జిల్లాలనుంచి మరో 800 మంది కూడా వెడుతున్నారు. (స్వ. వి.)

పశ్చిమ పోలవరం కాలువ పనులు

నల్లగొండ జిల్లా పరిషత్ అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 2: నల్లగొండ జిల్లా పరిషత్తు ప్రధానసమావేశం పోలీస్ లిమిటెడ్ హాల్లో జరిగింది. శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షతన వహించారు. వివిధ ఉపసంఘాలు ఒకదాని తరువాత ఒకటి సమావేశమై చాలా కార్యక్రమం పూర్తి చేశారు. ఉపసంఘాల సమావేశాలకు కలెక్టరు శ్రీ శ్రీవాణ్ కుమార్ అధ్యక్షతన వహించారు.

ప్రశ్నోత్తరాలకాలం చక్కగా నడిచింది. సిబ్బంది ఎప్పటికప్పుడు అవసరమైన భోగట్టాను అందజేశారు. బడుటను ఆమోదించారు. గ్రామాల్లో హరిజనులకు నివేశనస్థలాలను మంజూరు చేయటంలో జరుగుతున్న జాప్యం గూర్చి దీర్ఘంగా చర్చజరిగింది. త్వరగా పని జరిగేటట్లు చూస్తామని కలెక్టరు హామీ ఇచ్చారు.

హరిజనులు, స్త్రీలకు సంబంధించి ప్రత్యేకముగా పథకాలు వుండాలని, పరిషత్ తో సంప్రదించి బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, మైనరు ఇరిగేషన్ పనులను పరిషత్ కు అప్పగించాలని కోరుతూ తీర్మానములు చేశారు.

గ్రామ పంచాయతీలను పటిష్టము చేయుటకు శ్రద్ధ వహించవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తిచేసి అధ్యక్షుడు సమావేశమును ముగింపు చేశారు.

దోసపాడు బియ్యం మిల్లుకు అగ్నిప్రమాదం

రు. 55 వేలు నష్టం అంచనా

హైదరాబాద్, ఫిబ్రవరి 8: కృష్ణాజిల్లా, గుడివాడతాలూకా దోసపాడు గ్రామంలో బియ్యంమిల్లుకు జనవరి 31 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించింది, సుమారు 55 వేల రూపాయల విలువగల యంత్రములు, భవనాలకు నష్టం కలిగివుంటుందని అంచనా: ప్రాణనష్టం ఏమీజరగలేదు. బాయిలరు నుండి నిప్పురవ్వలు లేచి కొబ్బరి కడీలు అంటుకొనటం ఈ ప్రమాదానికి కారణముగా భావిస్తున్నారు.

రైల్వేల ఆర్జన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: వచ్చే ఆర్థిక సంవత్సరానికి తియారు చేసిన రైల్వే బడ్జెట్ ను రైల్వే మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ ఫిబ్రవరి 17 వ తేదీన పార్లమెంటులో పెట్టటంతో ఇది పతిపాదనగా.

ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి సోమ్మిది మాసాలలోను రైల్వేల ఆర్జన బడ్జెట్ అంచనాలకు అనుగుణంగానే ఉంది. సంవత్సరానికంతకు గా 422 కోట్ల 8 లక్షలు ఆదాయం రావచ్చునని అంచనాలు వేయగా ఈ తొమ్మిది మాసాలలోను రైల్వేలకు గా 310 కోట్ల 58 లక్షలు గడించాయి. ఈ జోరు ఇదే విధంగా ఉంటే 1959-60 కి అనుకున్న మొత్తం లభిస్తుంది.

డాక్టర్ పిగ్రీ పొందండి!

ఇంటిలో తిరికగా కూర్చొని వుండప్పుడు, పోస్టల్ బ్యూపన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లామా పొందవచ్చును. ఈ వివరాలకు పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeopathic College, (AM) Jullundur City.

పండిత డి. గోపాలాచార్యులవారి జీవామృతం

ఆరోగ్యాని బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్ మదరాసు-17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్, ఎలెక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) ఆఫీసు,

11-5-44, రెడ్‌హిల్సు, హైదరాబాదు.

టెండరు నోటీసు

పని పేరు	ఎస్టిమేటు మొత్తము	కాంట్రాక్టు మొత్తము	2½% డిపాజిట్
జూలాజికల్ పార్కు, మీర్ ఆలం టాంకు, హైదరాబాదీ (ఆం. ప్ర.) వద్ద విధి దీపములకు కేబుల్సు వేయుటకు.	86,520/-	84,100/-	2103/-

టెండరు షెడ్యూల్సు, కాంట్రాక్టు నెత్తు షరతులకు వాటి ఖరీదు రు. 1.08 నగ్నమెంటు ట్రబరీలో "P. W. Remittances – III-O. Receipts on account of P. W. D. Electrical Engineer (General) Andhra Pradesh" ఖాతాకు జమకట్టి, సదరు చలానాను ఎలెక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) ఆంధ్రప్రదేశ్, పి. డబ్ల్యు. డి. 11-11-44, రెడ్ హిల్సు, హైదరాబాద్, వారి ఆఫీసులో హాజరుపరచి పొందవచ్చును.

సీలు వేసి బడిన టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 17-2-60 పొద్దు త్రుము 3 గంటలు. టెండర్లు అదేరోజు దినపు పంతికము దారుచే తెరవబడును. టెండరు షెడ్యూల్లు 16-2-60 పొ॥ 5 గంటలవరకు అమ్మబడును.

(ఎం. ఎ. సత్తార్)
ఎలెక్ట్రికల్ యింజనీరు (G)

నీరసమును పోగొట్టుకొని కొత్త జవసత్వాలను పొం

ఆ "కృపన్ సుఖాలకు కోర ధన్యవాదా

మీరు చిక్కిపోయిన ఆనీరసాన్ కాలగమించలదు. ఇది పానా ప్రకృతిలో నుంచు పనికి తేడి ర్థము పూర్తిగా తొలగింపలేరం కంగా చేరుచుండుట వల్ల అపదార్థమురక్తములో విమ్మ చును. అందువల్ల నొప్పులు నీరసము కలుగుచుండును. ఒక సీసా కృపన్ పాల్సును వాడి చూడండి ఈ ఖనిజ లవణములను మిశ్రమము శీఘ్ర ప్రకృతి యందలి మలినములను తొలగించి కండరములను సక్రమంగా పనిచేయించి మూత్రపిండములను యథావిధి పూర్ణ క్రియాక్రమము నందు అందువల్ల మిమ్ములను నీరసపరచు న్నట్టి నొప్పుల వ్యాధులు క్రమేణ పటాపంచలగును. కృపన్ పాల్సు ఒక సీసా నేడే కొనండి.

కృపన్ కెమిస్టులందరివద్దను, అన్నిస్టోరులందును దొరుకును



ఉత్సాహంగా, అందంగా వుండండి

తలవెంట్రుకలను చక్కగా దువ్వుటకు, దినమంతా చెదరకుండా వుంచుటకు ఉపయోగించే ఉత్తమమైన హేర్ క్రీమ్. వెంట్రుకలకు మార్దవము, ప్రకాశము నిచ్చును. పెద్ద మూతిగల— తేలికగా తీయుటకు అనుకూలమైన మూతిగల— జాడీలలో లభించును.

లయిజూ
హేర్ క్రీమ్

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.

మద్రాసు బ్రాంచి ఆఫీసు: నెం. 5/149 బ్రాడ్వే, మద్రాసు - 1.

ఎట్లు, ఎందుచేత

'అనాసిన్'

అందలి నాలుగు మందులవల్ల

తలనొప్పులు, జలుబులు, జ్వరము, వీటికి చాలామంచిది

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన ఔషధ యోగము వంటిది. అనగా 'అనాసిన్' లో నాలుగు మందులున్నవి. — ప్రతీది ప్రత్యేక గుణముతో — అతి వేగమైన, అతి సురక్షితమైన, అతి రూఢియైన దాని మంచి సూత్రములో నున్నవి.



1. 'అనాసిన్' తలనొప్పులు, జలుబులు, వంటి నొప్పి, పీల నొప్పులు, పొట్ట నొప్పులు బాధలను అతివేగముగా నివారించును.
2. 'అనాసిన్' వరమును పోగొట్టి శమన పర్చి, చిరాకును వదలించును.
3. 'అనాసిన్' నీరసమును పోగొట్టి, మిమ్ములను సుఖముగా విశ్రమింపజేయును.
4. 'అనాసిన్' జ్వరమును తగ్గించును. 'అనాసిన్' పీ జ్వర ఉష్ణమును అతివేగముగా యథాస్థితికి తెచ్చును అని వైద్య పరిశోధనలు బులవు పర్చినవి.

'అ

పంచాంగం

నామ సం॥ మాఘ శు॥ అష్టమి
సం॥ ఫిబ్రవరి 5 శుక్రవారం
అష్టమి 9-2 కృత్తిక పూర్తి.
7-42 ల 9-29 కు.
నవమి ఫిబ్రవరి 6 శనివారం
నవమి ప 11-29 కృత్తిక 9-8
రా॥-8 ల 4-56 కు.

ఆంధ్రపత్రిక
ఒకరు లేయని మొదలించిన
కళాధర యుద్ధమును శత సమవంతమైన కగు డా
కొడుకు నవి పియకునికి
కళాయజమాన పరమదర్శపత్రముల కెల్లన్
మహోదారవము)
విజారివామ సం॥ మాఘ శు॥ అష్టమి
శుక్రవారం

కేరళ విజయం

మూడేళ్ళక్రితం కేవలం గోట్ల బలాధిక్యతద్వారా, నిరంకుశ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయడానికి అవకాశం ఇచ్చి కేరళ రాష్ట్రం సమస్త సభ్యతా సంప్రదాయాన్నీ ఆశ్చర్యానంభ్రమాలలో ముంచివేసింది. బ్యాలెట్ ధనంగా పరిపాలనాధికారాన్ని కమ్యూనిస్టులు హస్తగతమైనప్పుడు, నిరంకుశ కమ్యూనిస్టు ప్రభుత్వం కూలిపోవడానికి అవకాశం ఇచ్చి కేరళ రాష్ట్రం సమస్త సభ్యతా సంప్రదాయాన్నీ ఆశ్చర్యానంభ్రమాలలో ముంచివేసింది. బ్యాలెట్ ధనంగా పరిపాలనాధికారాన్ని స్వామ్యకమ్యూనిస్టులు హస్తగతం చేసుకున్నప్పుడు, ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో కలసికట్టుగా వ్యవహరించకపోతే ఈ ముప్పు ముప్పుగానే మిగిలిపోయే ప్రమాదం వున్నది. కేరళప్రజలు ఏ అచంచల విశ్వాసభావంతో తమకు విజయం సాధించిపెట్టారో గమనించి, నూతన ప్రభుత్వం ఆ విశ్వాసభావాన్ని చెక్కుచెదరకుండా కాపాడుకోవలసిన బాధ్యత ఆయాపక్షాలదే అయి వున్నది.

రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వ స్థాపనకు దోహదం కలిగించిన కేరళ ప్రజలను తిరిగి మరొకసారి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

పబ్లిక్ వర్క్సు మంత్రి పర్యటన రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అలూరి వెంకటనారాయణరాజు పొదంపాడు కడెం ప్రాజెక్టులకు ఫిబ్రవరి 6వ తేదీన వెళ్ళవలసిన పర్యటన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

అన్నమాచార్య ఉత్సవములు

తిరుపతి, ఫిబ్రవరి 3: తిరుపతి దేవస్థానము యాజమాన్యమున ఈ సంవత్సరం కూడా అన్నమాచార్య సంకీర్తనలు త్యాగరాజస్వామి వంటివారు మాలో 1960 మార్చి 23, 24, 25 తేదీలలో జరుగుతాయి. అన్నమాచార్య సంకీర్తనములను బాగా పాడగలవారు ముందుగా దరఖాస్తులు అయి ఉత్సవములలో పాలొన్నవచ్చును.

సైనిక సమీకరణ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: ఈ క్రింది కార్యక్రమం ననుసరించి ఆయా పోట్ల సైన్యంలోకి కొత్తవారిని చేర్చుకోవడం జరుగుతుందని రిక్రూటింగ్ బ్రాంచి ఆఫీసు ప్రకటిస్తున్నారు.

ఫిబ్రవరి 13, 14 న పులివెందుల రహదారి బంగళా, 15, 16 జమ్మలమడుగు, 17, 18 బద్వేలు కడప, 19 20 తేదీలలో కడప, 24, 25, 26 గుంటూరులో 27, 28 తేదీలలో పైన్యంలోకి చేర్చుకుంటారు.

పశువుల పారుడువ్యాధి నిరోధపథకం అమలు

హైదరాబాదు, జనవరి 29: కరీంనగరం, ఆదిలాబాదు, జిల్లాలలో పశువుల పారుడువ్యాధి నిరోధపథకం అమలు జరుగుతూనే వున్నది. ప్రత్యేక బృందాల కృషివల్ల 82475 పశువులకు డిసెంబరులో ఈ వ్యాధినుంచి రక్షణ లభించింది. అంటే మొత్తం 1672472 పశువులను రక్షించటం జరిగింది. నిజామాబాదు జిల్లా మధనూరు తాలూకాకు ఒక ప్రత్యేక బృందం నెం. 4. నెలాఖరులో బయలుదేరి వెళ్లింది.

135 మంది ఆఫ్రికన్ సమ్మెదార్ల అరెస్టు

డర్బన్, ఫిబ్రవరి 1. పీటర్ మారిట్స్ బర్గుకు సమీపంలో గల హోమర్స్ జేల్ లోని బట్టలమిల్లులో సమ్మెకట్టిన వారిలో 185 మంది ఆఫ్రికనులను పోలీసులు వేడు అరెస్టు చేశారు.

వీరితాలు హెచ్చుగాలకోసం పనిచేస్తూ దాదాపు 450 మంది కార్మికులు సమ్మె సాగిస్తున్నారు.

కమ్యూనిస్టు దుష్పరిపాలనపై కేరళ ప్రజలు ఈ విధంగా ఖచ్చితమైన తీర్పు చెప్పివేశారు.

ఎన్నికల సంరంభం సమాప్తమైంది కాబట్టి, ఇక జరగవలసింది మంత్రివర్గ నిర్మాణకార్యక్రమమే. అరవైరెండు స్థానాలకుపైగా గెలుచుకున్న కాంగ్రెస్ ఏ ఇతర పక్షాల పొత్తుతో నిమిత్తం లేకుండా మంత్రివర్గం ఏర్పాటు చేయగలిగినస్థితిలో వున్నమాట వాస్తవం. ఇప్పటివరకు ఇతరులతో కలసి వ్యవహరించిన కాంగ్రెస్ మంత్రివర్గ నిర్మాణంవిషయంలో భేదభావాలకు తావు ఇవ్వకూడదు. పొత్తుచెడిపోని పద్ధతిలో మంత్రివర్గ స్థాపనకే అది దోహదం చేయాలి; చేస్తుందనే ఆశించవచ్చు.

కమ్యూనిస్టు పార్టీకి వచ్చిన స్థానాలు తక్కువే అయినా, ఈసారి దాదాపు నూటికి 80 మొదలు 90 వంతుల మంది వోటర్లు ఎన్నికలలో పాల్గొనడం చేతఆపార్టీ మొత్తంమీద ఎక్కువ వోట్లు సాధించగలిగిందన్నది కూడా మరచిపోకూడదు. నూతన ప్రభుత్వం జాగ్రత్తతో, రాష్ట్ర శ్రేయస్సునే దృష్టిలో పెట్టుకుని ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో కలసికట్టుగా వ్యవహరించకపోతే ఈ ముప్పు ముప్పుగానే మిగిలిపోయే ప్రమాదం వున్నది. కేరళప్రజలు ఏ అచంచల విశ్వాసభావంతో తమకు విజయం సాధించిపెట్టారో గమనించి, నూతన ప్రభుత్వం ఆ విశ్వాసభావాన్ని చెక్కుచెదరకుండా కాపాడుకోవలసిన బాధ్యత ఆయాపక్షాలదే అయి వున్నది.

రాష్ట్రంలో సుస్థిరప్రభుత్వ స్థాపనకు దోహదం కలిగించిన కేరళప్రజలను తిరిగి మరొకసారి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

పత్రికా కౌశలం

చేనేత కేంద్రాలలో శిక్షణ ఏర్పాట్లు

రచన
శ్రీ అక్కల కోటయ్య
[ఆంధ్ర చేనేత సహకార సంఘం పాలకవర్గ సభ్యులు]

మానవునికి తిండి ఎంత అవసరమో బట్టకూడ అంత అవసరము. కేవలము మన్నిక, వాయుకలిగిన బట్టలు మాత్రమే కాక అతని సౌందర్య తృష్ణను తీర్చుటకు దక్కని వస్త్రములు కూడ అవసరమై వున్నది. ప్రాచీన నాగరికతగల మన భారతదేశం మొదటినుండి వస్త్రకళకు ప్రసిద్ధి చెందింది. మన సాహిత్యము, మతగ్రంథాలు, చరిత్ర కూడ చేనేత పరిశ్రమ పాశ్చాత్యన్ని పశోళ్ళి పాగడినవి. మనదేశములోని ధనవంతులు, జమీందారులు, రాజులు రాణులేగాక విదేశాలలోని పంపన్నులు జమీందారులు, రాజులు రాణులు కూడ మన వస్త్రాలపై మక్కువతో బంగారుతోను రతనాలతోను తూదూచి కొన్నారు.

నాడు చేనేత పారిశ్రామికులు వుపయోగించినది యీ నాడు మనము "త్రోషెటెల్" అని పిలుచుచున్న చెక్కుముమాత్రమే కాని ఇతరులు పూవులు కాయలు పసుపుమొగ్గలు-ఒక చేపటితో అతిని కళా తిపుణులో ఎడ గోదరిస్తే దానివల్ల వస్త్రములో సృష్టిమై వుండేవాడు. ఇప్పటున్న "భారత్ డాభి," లాటిన్ డాబీ జంకార్డులు మొదలైన పరికరాలు ఆనాడు ఒకటి వున్నట్లు కానరావు. ప్రస్తుతమున్న డాబీలు పనియిరా పరికరాలతో బట్టలో ఎచ్చిత్రము. లేదా అతుకు తియారు చేయవలసినప్పటికి మొదట ఆడిజైను అమర్చుకొని, దాని పే మరులబట్ట అంతిటలో మూపిందవలసి వస్తున్నది. మనం ప్రశంసించే ప్రాచీనులు తియారు చేసిన వస్త్రములలో చిత్రములగాని, అతుకములుగాని, అలా వుండవు. ఒక వస్త్రములో పంగ్రహంగా రామాయణమూ అతుకుల ద్వారా చిత్రించివలె నమకొన్నప్పుడు, ఒకే పంక్తిలో వచ్చిన అతుకక్రమము మరియొక పంక్తిలో రాదు. అలాగే ఒక వరుసలోవున్న బొమ్మలు మరియొక వరుసలో వుండవు కనిపిబట్టే, ఆ కళాప్రజ్ఞ ప్రతిభావంతుడు కాని డిజైను మార్చివాడని అర్థమవుతున్నది. ఇది అద్భుతమైనవిషయము.

కాలము మారినది. కళలను పోషించెడి రాజులు ఈనాడు లేరు. ప్రజాస్వామికమగుటచే ప్రజలే ఈనాటి రాజులు. వారిమన్నన, ఆదరణలపైనే ఏ వృత్తియైనా పోషింపబడవలసి యున్నది. పూర్వంవలెకాక, ముఖ్యమైన చేతి వృత్తులు కిన్నింటికో యంత్రములపోటీ ఏర్పడినది. ముఖ్యముగా చేనేత పరిశ్రమకుగల మిల్లులపోటీ బలవత్తరమైనది. వాటికి పెద్ద పెద్ద పెట్టుబడులు, సాధనసంపత్తి వున్నవి. ప్రభుత్వము ఈనాటివరకుకూడ మిల్లులకు కొలవలసిన మద్దతు నిచ్చుచున్నది. బ్రిటిషు ప్రభువారి కుటిలవిధానము కొరగుణుగా చెతి పనులేన్నో నాశనమైనవి. కళాకుశలురగు చేనేత పనివారి బోటన వ్రేళ్ళు తెగనొట్టబడినవి. ఈ పరిస్థితులలో చేనేత పరిశ్రమను పునరుద్ధరించుకొనుటకు, చేనేత పారిశ్రామికుల స్థితి ఎంత గుర్తుతిరిగినదో చెప్పలేము.

ప్రజలు వాడకము చేయు బట్ట రెండు విధములుగా వున్నది. పడుగు, పేక, క్రమంగా పూడ్చి మంచిరంగులు అవసరమైన పూవులు వెడల్పుగలిగిన సాదాబట్ట ఒకటి. విద్యార్థులు తినుము, పొందిన్యాలు కితములై అక్షరంగలిగిన రెండవది. వస్త్రములలో పనితనమును ప్రదర్శించుటకు చేయగములకున్న అవకాశము మిల్లులకు లేదు. కాని, అనుదినము గ్రామ, వాసములకు దైనందినగల చేనేత పారిశ్రామికుడు యీనాడు తన కళాకౌశలాన్ని ఎలా ప్రదర్శించగలడు? అతనికి తగిన ప్రోత్సాహముంటే తప్ప, కళావిశేషితములైన చేనేత వస్త్రములు తియారుచేయుట పైనే అతని భవితవ్యము ఆధారపడి యున్నది.

పురుషులకంటే స్త్రీలు ఎక్కువగా సౌందర్యవిలసితమైన వస్త్రములను కోరుగుదురనుట సుస్పష్టము. పూర్వమూగాని యిప్పుడుగాని బట్టలో వుండే పని తనము మన కళలలో యెక్కువగా చీరెలు పరుగులు స్త్రీలు కనపడుచున్నవి. వస్త్రములలో చేసిన పడుచు మన్నవి. నిజానికి మన మగవారిలో ఆ అమ్మలు కూడ గుడులు మార్చుకొని చీరెలు కట్టటం రూఢమైనవి వున్నట్లయితే చేనేత పారిశ్రామికుల స్థితి మరింత అధ్వాన్నముగా వుండేది. ఆంధ్రప్రదేశ్ లో చీరెల చేతకు ప్రసిద్ధి వహించిన కేంద్రము లెన్నో వున్నవి. వానిలో ముఖ్యముగా వెంకటగిరి, పుల్లంపేట, మచిలీపట్నం, గుంటూరు, చీరాల, పుష్పగిరి పెడన, పెద్దాపురం, గద్వాల, సిద్దిపేట, ధర్మవరం, మంగళగిరి పరయిగాలలో మంచి మంచి అంచులు, కిమ్మాలు, జరీ పట్టు పేటలు కలిగినవలు. పట్టు చీరెలు పలురకములు తియారగుచున్నవి. పూర్వకాలమునుండి, ఇరాన్, ఇరాక్, ఇరాన్ ఎడెన్ మొదలైన ప్రాంతాలకు చీరాలనుండి ఎగుమతి యగుచున్న "విషియారామాట్లు" తియారగుచున్న "టై అండ్ డై" పద్ధతితో యిగువల పొనంపల్లి, మంగళగిరి, బండారులం కలలో చక్కని చీరెలు తియారై పలుప్రాంతములకు ఎగుమతి కాబడుచున్నవి. ఇంతకుముందు ఇద్దరు మనుష్యులు ఉండి చేయవలసిన ఆపప్పుడం" అంచు యీనాడు ఒక వాడితో మంగళగిరి కేంద్రములో చీరెలు తియారు చేయుచున్నారు. ఈ రెండువిధానములు యితర కేంద్రములలోకూడ విస్తరించుట అవసరమై వున్నది. పలురకములగు చీరెలు యీ విధముగా తియారగుచున్నప్పటికీ సన్నూలుతో, పట్టుతో, కిల్కుతో తియారైన చీరెలు, ధోవతులు, కండువాలు యింకనూ మనకూ కొరవడి వుండుటచే ప్రతి వర్షరాలు దక్షిణదేశమునుండి తెప్పించుకొనుచున్నాము. దక్షిణ దేశములో తియారగుచున్న సన్నూలు, పట్టు వస్త్రములు భారతదేశములోని యితర రాష్ట్రములకుకూడ ఎగుమతి కాబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ యింకనూ ఎక్కువ కృషి పల్పి దక్షిణదేశ స్థాయిని అందుకోవడం అవసరము.

కొత్త రకములు అట్టే తియారు చేయుంచక పోయినా వాణ్యమైన పూవులు పరయిరాలను తియారు చేయుచున్న మోరి, తెనాలి, రేపల్లె తాలూకాలోని చేనేత పరకార సంఘాలు కూడ గణుతింపదగినవి. ఇక మార్కెటు విధ్యు కూడ మార్కెటులో ఏ బట్ట అమ్ముడు పోయిందా? అని ఆలోచించి తియారు చేయుచున్నారే కాని కొత్త రకములను తియారుచేసి ప్రజలను ఆకర్షిద్దామని ఆలోచనలోకి అంతిగా పోవడంలేదు. ఇంతకుముందు సాదారకౌలను ఎక్కువగా తియారుచేయించే మంగళగిరి, చీరాలలాంటి కేంద్రాలలో యిప్పుడప్పుడు కొత్త డిజైనులు వాణ్యమైన వస్త్రములను మార్కెటు విధ్యు కూడ తియారు చేయించుట పుట్టుకొచ్చి వృద్ధికి నూదిన. ఏమైనప్పటికీ ప్రతి కేంద్రములోను ప్రతి చేనేతవస్త్రోత్పత్తి దారు వాణ్యము కళాకుశలతగల వస్త్రములను తియారుచేయుచే నేతేతర పరిశ్రమలో నూతనాధ్యాయమున్ని ప్రారంభించాలి. ఎవో వాలుగు నమూనా కేంద్రాలు పెట్టించినంతిమాత్రమున ప్రభుత్వ కర్తవ్యము తీరాగదు. ప్రతి చేనేత కేంద్రములోను శిక్షణ కేంద్రములు పెట్టి వుత్పత్తిహంగల చేనేత యజమానులకు వుచితి. తీపిన భృతిస్తేనా యిచ్చి నూతన పనూలను పరిచయం చాలి.

ప్రస్తుతం మిల్లులు వాటి చినియోగానికి పనికరాని నూలును మాత్రమే చేనేత పరిధరాచేస్తున్నవి. మిల్లులకంటే సన్నూలు నుపయోగించుల నేమగ్గాలకు అరికం నూళ్ళిమ పరిధరా చేయుట లేదు. మిలులు ఉపయోగిస్తున్న కుతి మంగా తియారుచేయబడిన నూలు పరిధరాకూడ లేదు. వాణ్యమైన బట్ట కావాలన్నా, నాణ్యమైన బట్టకావాలన్నా అందు కవసరమైన నూలును పరిధరా చేయుట ప్రభుత్వ విధి.

కి. శే. పూరీశంకరాచార్య: రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 పూరీ శంకరాచార్యులవారి నిర్యాణానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సంతాపం తెలుపుతూ శ్రీ స్వామివారు విజ్ఞానఖని అని, కేవలం ఒక పీఠాధిపతి మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న గొప్ప జాతీయవాదిగానూ ఆదివారి ద్వారా కీర్తి కార్యదర్శికి పంపిన సందేశంలో పేర్కొన్నారు. తాము ఆయనను స్వయంగా గూడా ఎరిగివున్నామన్నారు.

పలివేరుపద్దు జి. టి. ఎక్స్ ప్రెస్‌కు ప్రమాదం

ఇంజన్ బోల్తా: 16 గురికి గాయాలు

విజయవాడ, ఫిబ్రవరి 3: ఢిల్లీవెళ్లే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఇంజనూ దానిని ఆనుకున్న రైలుపెట్టె తెనాలి చుండూరు మధ్య పలివేరు స్టేషను వద్ద ఇవాళ పట్టాలు తప్పినందున 16 గురికి చిన్న చిన్న దెబ్బలు తగిలినవి. దెబ్బలు తగిలిన వారిలో 15 మంది ప్రయాణికులు; ట్రావెలింగ్ టిక్కెట్ ఎగ్జామినర్ 16 వ వ్యక్తి. ఇవాళ్ళ సాయంకాలం 6-49 కి యీ ప్రమాదం జరిగింది.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మామూలుగా పలివేరు స్టేషను వద్ద ఆగదు. కానీ, యేదోవని కారణంగా ఆపారు. ఇంజను ఇనుక తిన్నలోకి పోయినందున యీ ప్రమాదం జరిగింది.

విజయవాడనుంచి పలివేరుకు 24 మైళ్ళు. ప్రమాదం జరగగానే వైద్య సహాయం చేసే నిమిత్తం వైద్యులను పలివేరుకు పంపించారు. ప్రమాదం కారణంగా గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఇక్కడికి రెండుగంటలు ఆలస్యంగా వస్తుందన్నారు.

నెల్లూరు పరపాలక సంఘం

అధ్యక్షుడుగా శ్రీ ఎస్. మహబూబ్ ఖాన్ ఎన్నిక

నెల్లూరు, ఫిబ్రవరి 4: నెల్లూరు పురపాలక సంఘానికి ప్రస్తుతం ఉపాధ్యక్షుడుగా ఉన్న శ్రీ పొదాగర్ మహబూబ్ ఖాన్ సాహబ్ ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

మంత్రిపదవి స్వీకరించిన తరువాత శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి అధ్యక్షుడి పదవికి రాజీనామా సమర్పించిన కారణంచేత తిరిగి అధ్యక్షుని ఎన్నిక ఆవశ్యకమైనది. పాలకసంఘం ఇందుకొరకు శ్రీ పి. శ్రీకృష్ణగుప్తా అధ్యక్షతనను సమావేశమైనది. శ్రీ మహబూబ్ ఖాన్ సాహబ్ అభ్యర్థిత్వాన్ని శ్రీ ఎ. సెట్టి సుబ్బన్న ప్రతిపాదించారు. శ్రీ ఆర్. సి. చెంగయ్య బలపరిచారు. శ్రీ మహబూబ్ ఖాన్ సాహబ్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతన అధ్యక్షుని అభినందిస్తూ శ్రీయుతులు అనంతరామయ్య, చెంగయ్య, శ్రీకృష్ణగుప్తా, డాక్టర్ పి. రామచంద్రారెడ్డి ప్రసంగించారు. శ్రీ మహబూబ్ ఖాన్ యధోచితంగా సమాధానం చెప్పారు.

శ్రీ మహబూబ్ ఖాన్ సాహబ్ నెల్లూరు పురపాలక సంఘానికి అధ్యక్షుడుగా ఎన్నికైన రెండవ ముస్లిమ్. 1920 లో శ్రీ మహమ్మదీ యాహ్యాని సాహబ్ ఈ పదవి అలంకరించారు. వారు తిరువాతి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా కూడా వ్యవహరించారు.

శ్రీ మహబూబ్ ఖాన్ సాహబ్ 1920 నుంచి ఇంతవరకు పురపాలక సంఘం సభ్యుడుగా ఉంటున్నారు. మూడు పర్యాయాలు ఉపాధ్యక్షుని పదవి అలంకరించారు. ఆయన నెల్లూరు జిల్లాలో ప్రముఖ వ్యాపారస్తులు. బట్టల సర్వీసులు నడుపుతున్నారు. మీకోసమల యజమాని. ఆయన కుమారుడు శ్రీ ఉస్మాన్ అలీఖాన్ పార్లమెంటు సభ్యుడుగా ఉన్నారు. (స్వ.వి.)

భోపాల్ నవాబ్ మృతి

భోపాల్, ఫిబ్రవరి 4: భోపాల్ నవాబు నేడక్కడ మరణించారు. వారి వయస్సు 67 సం॥.

గత బుధవారంనాడు హృదయంలోని రక్తనాళాలు గడ్డకట్టినప్పటి నుంచి విగ్రహస్థితిగా ఉంటూ వచ్చారు. రెండుగోజుల క్రిందట ఊపిరితిత్తులలో కఫం చేరి వీరి పరిస్థితి అందోళన కలిగించింది. నిన్న కొంత సుఖంగా ఉన్నప్పటికీ ఉండి మళ్ళీ అంతిలోనే పరిస్థితి విషమించింది. నేటి ఉదయం సుమారు 6 గంటల సమయంలో నవాబు దివంగతులైనారు.

మరణ సమయంలో వీరి ఇద్దరు భార్యలు, ముగ్గురు కుమార్తెలు దగ్గరనే ఉన్నారు.

కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టు వోటమి

విదేశీ పత్రికల వ్యాఖ్యలు

లండన్, ఫిబ్రవరి 2: కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టుల వోటమికి ముఖ్య కారణం వోటరు సంఖ్య హెచ్చుటమే అని బ్రిటిష్ లోని చాలా పత్రికలు పేర్కొన్నాయి.

టైమ్స్ ఇట్లా వ్రాసింది: 1957 లో 67 % పోలైతే పోలైనాయి. ఇప్పుడు 80 % మంచి పోలైనట్లు తెలుస్తోంది. కాంగ్రెసూ, కాని మిత్రులూ గెలవగలిగింది ఈ అదనపు వోట్లవల్ల నేగా? కమ్యూనిస్టుల బలం తగ్గికోరు. నిజానికి ఇంతిపరకూ ఫలితాలు తెలిసిన చాలా స్థానాలలో కమ్యూనిస్టులకు ఇదివరకు కంటే ఎక్కువ వోట్లు వచ్చాయి కూడాను.

కమ్యూనిస్టు వ్యతిరేక కూటమి చెక్కుచెదరకుండా నిల్చినాకూడా, అధికారానికి పనులు ఖ్యాతో అప ఖ్యాతో వచ్చేది కాంగ్రెసుకే.

1957 లో కమ్యూనిస్టులు గెలవటానికిముందు ఎన్నో మంత్రివర్గాలు వచ్చాయి, పోయాయి, కమ్యూనిస్టులు గెలిచిపోయినకూడా, కాంగ్రెస్ వారి అవినీతి అసమర్థతలే అందుకు కారణం అనే భావం సర్వసాధారణంగా ఏర్పడినది. ఎన్నికలు కాంగ్రెసుకు ఇంకొక అవకాశాన్నిస్తున్నాయి.

ఏ పక్షమూ ఏమీ చెయ్యలేదనే భావంవల్ల కేరళలో రాజకీయ నైరాశ్యం వ్యాపించేటట్లయితే అది శోచనీయం అవుతుంది. భారతదేశ ప్రజాస్వామ్యమే ఒక రాష్ట్రంలో దుర్బలమైపోతుంది. 'గార్డియన్' ఇట్లా వ్రాసింది: కేరళలో కమ్యూనిస్టు వ్యతిరేక పక్షాలు గెలవటం వింతకాగు. ఎందుచేతంటే 1957 లో కూడా ఈ పక్షాలన్నీ ఏకమైనట్లయితే ఇప్పటిలాగే అప్పుడూ గెలిచేవి. ఈ వివిధ పార్టీలమధ్య అనైక్యతవల్ల నేకాక, ఆయా పార్టీలలో అంతిక కలహాలు కూడా వుండటంవల్ల నే అప్పుడు కమ్యూనిస్టులు 60% వోటులో గెలిచి ప్రభుత్వాన్ని చేపట్టగా.

ఈ సారి బహుశా 1957 లో కంటే చాలా ఎక్కువమంది వోటు చేసినట్లున్నారు. అంటే కాంగ్రెస్ కమ్యూనిస్టుల ప్రభుత్వంచేసిన వోట మళ్ళీ స్వేచ్ఛగా ఎన్నికలు జరిగినపందర్భం ఇదొక్కటే. అంగుచేత ఆ పార్టీ నడవడికను ఎంతవరకూ నిలుపుకొన్నదో చూడవలసి వుంటుంది. అయితే ఆ పార్టీ చాలాసార్లు జోక్యోపేటట్లు కనిపిస్తోంది. అంతిపరకూ అది ప్రజాస్వామ్యానికి విజయమే.

కమ్యూనిస్టు వ్యతిరేకపక్షాలు అధికారం వహించిన తిర్వాతికూడా ఐకమత్యంతో వుండి, ఆర్థిక పాంఘిక సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులకంటే బాగా కృషిచేస్తే నే ఈ విజయం సార్థకం అవుతుంది.

'న్యూస్ క్రానికల్' కేరళ ఎన్నికలలో ప్రజలకు కమ్యూనిస్టులంటే వైముఖ్యం కలగటానికి భారతదేశ ఉత్తర పరిహద్దున కమ్యూనిస్టు చైనా దర్యాప్తుల కొంతవరకూ కారణమైనవని అని పిస్తోంది అయితే కమ్యూనిస్టులు అది ప్రధాన కారణం కాకపోవచ్చునని ఎక్కువ మంది వోటు చేయటం ముఖ్య కారణమై వుండవచ్చునని ఆ పత్రిక వ్రాసింది.

కిందటి ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలవటానికి కొంతవరకూ కారణం, అంతికుముందు కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీల విలువడిన కలిగిన తీవ్ర అసంతృప్తి, చాల మంది వోటర్లు అసలు వోటు చేయకపోవటమే. ఈ సారి చాలా మంది వోటు చేశారు.

శ్రీలంక పత్రికలు కేరళ ఎన్నికల ఫలితాలను ప్రముఖంగా విస్తారంగా ప్రచురించాయి. ఇంకొక దేశంలో ఎన్నికలకు ఇక్కడి పత్రికలు ఇంతి ప్రాధాన్యతనిచ్చినదీ ఇవ్వలేదు.

'వాషింగ్టన్ పోస్ట్' కమ్యూనిస్టుల ప్రవర్తన పట్ల భ్రాంతి పూర్తిగా తొలగిందనటానికి, భారతదేశంలో మొత్తం మీద కమ్యూనిజం యొడల వచ్చిన మార్పుకూ కేరళలో కమ్యూనిస్టుల వోటమి ప్రత్యక్షసాక్షి అని వ్రాసింది.

నేపాల్ రాజు

నేపాల్ రాజు, ఫిబ్రవరి 3: నేపాల్ రాజు తన పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఆ దేశంలో ఎన్నికలు జరిపి, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన సాగించడానికి తాను సిద్ధమని తెలిపారు. ఆ ప్రకటనలో రాజు ఇట్లా అన్నారు: నేపాల్ ప్రజలు ఎన్నికలు జరిపి, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన సాగించడానికి తగిన సమయం వచ్చింది. ఆ పద్ధతిలో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఆ ప్రతినిధులు పరిపాలన సాగిస్తారు. ఈ పద్ధతిలో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఆ ప్రతినిధులు పరిపాలన సాగిస్తారు. ఈ పద్ధతిలో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఆ ప్రతినిధులు పరిపాలన సాగిస్తారు.

అ వీ... ఇ వీ...

కూటిగోసం కోటివిద్య లన్నమాట కొత్త మాటుగా కనిపించినా, తిండి ముఖ్యమైన భాగం జీవితంలో అన్నది కాదనరాని సత్యం. ఆహార సమస్య నేడు అతి ప్రముఖంగా అలజడి కలిగిస్తున్నది.

ఇంగుళోసం అనేకరకాల అందోళనలూ అవీ బయలుదేరినవి. పరిష్కారానికికూడా అనేకవిధాలప్రయత్నాలేవో పాడుతున్నట్లు కనబడుతున్నది.

తిండి దొరక్కపోవడం ఒకటి; దొరికితే ధర లెక్కువ కావడం మరొకటి; ఆదొరికిన తిండి నాణ్యతా కరం కాకపోవడం ఇంకొకటి—ఈ సమస్య త్రివిధాత్మకం.

మొదటి రెంటి విషయంలోనూ ఉపన్యాసాలూ, కరపత్రాలూ అవీ తిప్పితే జరుగుతున్నది అంతిగా మన సామాన్యులకు కనిపించదు. యీనాడు విషయంలో కొంతేనో జరుగుతున్నట్లున్నది.

ఆహారం పుష్టికరం కావాలంటే ఎవేవో ప్రయోగాలు చెస్తున్నారు, ఆహార పరిశోధకి సంస్థవారు. ప్రస్తుతం కేంద్రఆహార శాఖలో ఇంగుకై ఒక సాంకేతిక ఉపశాఖను నిర్మఅ చారంట.

పిరు ముఖ్యంగా చేస్తున్నది మనం కేవలం ధాన్యంపైనా గింజలపైనా పప్పులపైనా తిండికి ఆధారపడుతున్నామనీ, అలాకాక మరికొన్ని ఉపాహార పదార్థాలను కనిపెడితే తిద్వారా ఆహారం కొంత తిగ్గిడ మొకటి, ఆ తిన్నింటిలో కావలసిన పత్తువ మనిషికి లభించడ మొకటి అవి చూస్తున్నారు.

బాగానే వుంది. పూర్వంనుంచీ కూడా ఈ ఉపాహార పదార్థాలేవో ఉంటూనే ఉన్నవి. కానీ ఒక్క పత్తిగింజాలేవో కాక మనిషి రుచి కోసం ఎక్కువ ప్రాకులాడుతాడు.

పేలాలు, పేలపిండి చాలా మంచివి. పేలపిండి నుజ్జిగలో కలుపుకొని తాగితే బలానికి బలం, తింపూ అవి వస్తాయి. అలాగే ఏ పెసలో, సెనగలో మొలకపాకి తింటే ఏమగబలం వస్తుంది. ఇలాంటి వన్నీ వస్తున్నవే మా అవారకం అయిపోయినవి. కారణం రుచి భేదమే. కాకపోతే మన జాతీయాహారం పేలపిండి ఎంతో వసుబాట్ల పాల్ల, అదంతా పేలపిండి అంటే నిన్నారం చెత్తి అన్న భావం ఎందుకొస్తుంది?

పప్పుకుడుములూ, రాగిరొట్టే, బియ్యం తిపెలంటూ, మివపకడుములూ ఇత్యాగులన్నీ అలవుంచి, పేగు పెనగ పంటేతావుల్లో ఒక బందతిరహాలు వానిలో ఏవేవో చెపేవారు, పడిలు మొదలు పాకం పప్పుదాకా.

ఇవన్నీ అలావుంచి ఒక్క అరటిపండూ, ఒక్క టెంకాయా, కాసింత మొలకపోసిన పెసరనాన బ్రాలూ చాలుమనిషికి మాంచి పుష్టికరమైన ఆహారం.

అయితే కేవం వీటితో మనంబ్రదకవచ్చునాని అలా బ్రదకడం ఎవరూ ఆశించరు.

కొన్నిపదార్థాలంటే మోటు అన్నభావం ఒకటి ఏర్పడుతుంది. మన వేషభాషలలో ఫాషన్లు మారినట్లే ఇవి మారుతాయి. పెద్ద కొరణంకూడా అక్కర్లేదు. రాగి సంకటే అనవచేసేలా పులుసూ మాంచి నెయ్యీ ఉంటే బ్రహ్మాండంగా ఉంటుందంటే బట్టి ఆనాగరకపు మనిషి అనుకుంటాడు. ఎందుకంటే ఎంచెప్పండి? కాబట్టే ఇదంతా త్వరగా తూకంపేసి ఇంగులో ఇన్ని కొరీల బలం ఉందనగానే జనం ఎగబడగా— అవి నాగరకం కావాలి. అంటే అలా ఒక ప్రథ బయలుదేరాలి.

* * *

మిక్కి రుచే తిండిఅలవాట్లు మారడానికి కొరణమనీ చెప్పలేము. ఏది రుచికో పదగుపేణీ రుచి పనరు చేసేది, పదరోటే రుచి పద్దర్శోటేది. పాల్లూ వాగుచి పాల్లూ వాటి పేపరట్టు రుచి పేపరటది. అయినా పైవానికున్న గౌరవం రెండవ వానికో లేదు. మంచినూనెవంకాయగుచి బంగాళాదుంపలు కూరకు వెయ్యి జవ్వాలేస్తేనా రాదు. అయినా మన దృష్టిలో పెద్దపీట రెండవవానికే వేస్తాము. ఎందుకో?

అందువల్ల క్రమ క్రమంగా రుచి అన్నది కేవలం వైచిత్రిమీద ఆధారపడుతుందనీ, వాటికి కొన్ని వేల రకాల రుచులను అంతిభాగానూ పరిగ్రహించ గలగుతుందనీ కొక, కేవలం ప్రచారం మీద, కొలం మీదా, ఆయా వస్తువుల విలువ మీదా మనరుచులు పరిదిద్దుకుంటున్నాం. అదొ పటన.

ఆకలి గురించి యేడుగుగు. కాని ఆకలి కొక తినేవాడ పేని ప్రచార బాహుళ్యానికి కొరకులు గనుక, ఆ పదార్థం చేసేందుకు ఎంతి ఖర్చు అయింది అన్నది రుచ



ఇటీవల గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర మస్తీ పోటీలలో పాల్గొన్న మల్లులు.

కేరళ ఎన్నికలు:

ప్రజాస్వామ్య పక్షాలకు 53% కమ్యూనిస్టులకు 43% ఓట్లు

కాంగ్రెస్, పి. ఎస్. పి బలాధిక్యత: స్వతంత్రులు సోషలిస్టుల పరాజయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: కేరళ ఎన్నికలలో ప్రజాస్వామ్యపక్షాలు, కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, ముస్లింలీగులు సమైక్యతద్వారా హెచ్చు సీట్లు గెలుచుకున్న పటికి, వోట్ల వివరాలను పరిశీలించినప్పుడు కమ్యూనిస్టులకు 1957 ఎన్నికలలోకంటె దాదాపు పదిలక్షల వోట్లు అధికంగా వచ్చినట్టు తెలుస్తున్నది. కిందటి దఫాకంటె ఎక్కువ వోట్లు పోలుఅయిన ఫలితంగా కాంగ్రెసు పార్టీకికూడా హెచ్చు వోట్లతోపాటు అధిక సంఖ్యలో సీట్లుకూడా రావడం గమనార్హమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ ఎన్నికలలో ప్రజాస్వామ్య పక్షాల విజయం తథ్యమని కమ్యూనిస్టు వర్గాలుకూడా భావించాయి కాని, ఐక్యకాంగ్రెసు అభ్యర్థులు ఇంతగా గెలుపొందగలరని, కమ్యూనిస్టులు తమ "కంచుకోటలలో" కూడా ఇంతగా వోడిపోగలరని ఎవ్వరూ భావించలేదు. కాంగ్రెసు పార్టీ మొత్తం 80 సీట్లకు పోటీచేసి 62 సీట్లు గెలుచుకోవడం కాంగ్రెసు వర్గాలకు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తున్నది. ముస్లింలీగు 12 సీట్లకు పోటీచేసి 11 సీట్లు గెలిచింది. ప్రజాసోషలిస్టుపార్టీ 33 సీట్లకు పోటీచేసి 20 సీట్లు గెలిచింది.

ఇక కమ్యూనిస్టులు 103 సీట్లకు పోటీచేసి 25 సీట్లు గెలుచుకున్నారు. 22 మంది స్వతంత్రులను బలపరచగా ముగ్గురుమాత్రమే గెలుపొందారు. ఏ పక్షానికి చెందని స్వతంత్రులు 22 మందిపోటీ చేయగా ఒక్కరుమాత్రమే గెలవగలిగారు.

ఇక వోట్లవివరాలు చూడగా కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టులు సి-లెట్టిన స్వతంత్రులకుకూడా 1957 లో కంటె సంఖ్యలోను, నిష్పత్తిలోను కూడా హెచ్చువోట్లు వచ్చినట్టు స్థూలంగా కనిపిస్తున్న అంచనాలనుబట్టి పరిశీలకులు చెబుతున్నారు. 1957 లో ఎన్నికలలో మొత్తానికి నూటికి 35.28 వోట్లు రాగా, ఇప్పుడు నూటికి దాదాపు 43 వోట్ల వరకు వచ్చాయి:

ప్రజాస్వామ్య పక్షాలకు 1957 లో నూటికి 50.76 వోట్లురాగా, ఇప్పుడు నూటికి 53 వోట్లు వచ్చాయి.

అయితే 1957 ఎన్నికలలో కంటె ఇప్పుడు హెచ్చువోట్లు నూటికి 80-90 వోట్లుకూడా పోలుజరిగాయి. ప్రజాస్వామ్యపు ఎన్నికలలోఎక్కడా ఇంతకు ఇంతహెచ్చుగా వోట్లు పోలు జరగలేదు. అందువల్లనే ఇప్పుడుజరిగిన కేరళ ఎన్నికలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి.

ఇల్లా హెచ్చువోటు పోలుజరిగిన ఫలితంగా కమ్యూనిస్టులకు, కాంగ్రెసు పార్టీకికూడా వోట్లు సంఖ్యాబలం పెరిగింది. కాని యిటీలలో ముఖాముఖి పోటీలు గతి ఎన్నికలలో కంటె హెచ్చుగా వున్నందున ప్రజాస్వామ్య పక్షాలు హెచ్చుసీట్లు గెలుచుకున్నాయి.

మొత్తం 126 సీట్లలోను 62 ఏకసభ్య నియోజకవర్గాలలో 62 సీట్లను ప్రజాస్వామ్య పక్షాలవారు, ఒకలోహియా సోషలిస్టుపార్టీ అభ్యర్థి కమ్యూనిస్టులతో ముఖాముఖి పోటీచేశారు: ఇలాగే ఎడు ద్విసభ్యనియోజకవర్గాలలోకూడా ముఖాముఖి పోటీలు జరిగాయి. ఇలా ఇప్పుడు 76 సీట్లలో ముఖాముఖి పోటీలు జరగగా 1957 ఎన్నికలలో 21 సీట్లలో మాత్రమే ముఖాముఖి పోటీలు జరిగాయి.

ముక్కోణపు పోటీలు, హెచ్చుమంది అభ్యర్థులమధ్య పోటీలు ఇప్పుడు 34 ఏకసభ్య నియోజకవర్గాలలోను తొమ్మిది ద్విసభ్యనియోజకవర్గాలలో జరిగాయి. 1957 లో 58 ఏకసభ్య నియోజకవర్గాలలోను, 35 ద్విసభ్య నియోజకవర్గాలలోను జరిగాయి.

ప్రజాస్వామ్య పక్షాలు సమైక్యంగా పోటీచేయడంవల్ల ప్రజాసోషలిస్టు పార్టీకి హెచ్చులాభం కలిగింది. 1957 ఎన్నికలలో ఈపార్టి 62 సీట్లకు పోటీ చేసి 628 వేల వోట్లు తెచ్చుకొని తొమ్మిదిసీట్లు మాత్రమే గెలుచుకున్నది. ఇక ఇప్పుడు 33 సీట్లు పోటీ చేసి, 20 సీట్లు గెలుచుకోవడమే కాక నూటికి 50 వోట్లు అదనంగా సంపాదించుకున్నది.

ఇక కమ్యూనిస్టుపార్టికి పెద్ద పరాజయం సంభవించినా హెచ్చువోట్లను తెచ్చుకోగలిగామనే సంతృప్తి మిగిలింది. 28 మంది కమ్యూనిస్టులనీ అంతరిం జాన్-జాలెలలో విమోచనోద్యమంసాగినా, 1957 లో కమ్యూనిస్టులకు వోటుచేసినవారు ఇప్పుడు కూడా కమ్యూనిస్టు అభ్యర్థులకే వోటు చేయడమే కాక, హెచ్చుసీట్లకు పోటీ చేసినందున దాదాపు పదిలక్షలవోట్లు ఎక్కువ వచ్చాయి.

అయితే పూర్వం బలంగావున్న జిల్లాలలో ఇప్పుడు పేరికి నామమాత్రమైన ప్రాతినిధ్యం మిగిలింది. కాని పాలఘాట్ జిల్లాలోని హెచ్చు సీట్లు (10) సంపాదించారు: కమ్యూనిస్టులు పోడిపోయిన 40 సిట్లలోను కాంగ్రెసు 27, ప్రజాసోషలిస్టులు 11, ముస్లిం లీగు రెండు గెలుచుకున్నాయి. అయితే రెండు కాంగ్రెసునుంచి రెండు స్వతంత్రులనుంచి కమ్యూనిస్టులు కొత్తగా గెలుచుకున్నారు.

కొన్ని విశేషాలు

జిల్లాలవారిగా చూస్తే పాలఘాట్ (10) జిల్లాలో హెచ్చుసీట్లు కమ్యూనిస్టులకు వచ్చాయి. అలెప్పీ జిల్లాలో పూర్తిగా దిబ్బతిన్నారు. తిరువెండ్రం జిల్లాలో ఆరు సీట్లు కోల్పోయి రెండుచోటులు పుచ్చుకున్నారు. ఎర్నాకులం, కాలికట్ కోజికోడి జిల్లాలలో ఒక్కొక్క సీటు మాత్రమే వచ్చింది.

తిరువాంద్రం జిల్లాలో హెచ్చుసీట్లు (7) ప్రజాసోషలిస్టులకు వచ్చాయి. ఏ పక్షానికి చెందని ఒకేఒక స్వతంత్రి అభ్యర్థి ఈ జిల్లాలోనే గెలిచారు. ఆయన 1957 లో కాంగ్రెసు అభ్యర్థిగా గెలిచి ఇప్పుడు స్వతంత్రుడుగా పోటీచేసి గెలిచారు. కేరళ మొత్తం మీద గెలుపొందిన, ఏ పక్షానికి చెందని స్వతంత్ర అభ్యర్థి వీరొక్కరుగానే వున్నారు.

కోజికోడి జిల్లా ముస్లింలీగుకు కేంద్రం ఇక్కడ ముస్లింలీగు ఎదు కాంగ్రెస్ వాలును, ప్రజాసోషలిస్టు ఏకుపంపాదించారు. తిరువెండ్రంజిల్లా తరువాత కోజికోడి జిల్లా ప్రజాసోషలిస్టులకు బలమైన కేంద్రంగా వుంది.

కనూర్ జిల్లాలోని కొనూర్ కోడితాలూకాలో దానిని మెయూరా రాష్ట్రంలో చేర్చారనే ఆందోళనవుంది ఈ సమస్యమీద ఈ తాలూకాలోని రెండు సీట్లకు ఇద్దరు కర్నాటక సమితి అభ్యర్థులు పోటీచేశారు. ఇంగులో ఒకరు పాత కాంగ్రెసు అభ్యర్థి చేతిలో వోడిపోయారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టి అభ్యర్థి ఒక్కరు మాత్రమే గెలుపొందారు. ఆయన కూడా క్విలాన్ జిల్లాలోని పాత కాంగ్రెసు సభ్యుని వోడించారు. గత అసెంబ్లీలో ఈపార్టికి అసలు ప్రాతినిధ్యమే లేదు.

అతిరాష్ట్రక హెచ్చుగా వుండి, వార్తా పత్రికల సంఖ్య అధికంగావున్న కేరళ రాష్ట్రంలో ఇప్పుడు జరిగిన సార్వజనీన ఎన్నికలజల్లా రాష్ట్రంలోని వోటర్లకు పార్టీ చైతన్యం హెచ్చుగా కలవడానికి నిదర్శనం ఏపార్టీకి చెందని ఒకే ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందడాన్ని ఉదహరించవచ్చు. అలాగే సోషలిస్టులు, రివల్యూషనరీ సోషలిస్టులలోహియా వర్గం సోషలిస్టులు వోడిపోవడం, కమ్యూనిస్టు - ప్రజాసోషలిస్టు పక్షాలు గెలుపొందడంకూడా మరొక విశేషంగా పరిగణిస్తున్నారు.

కేరళలో ఇప్పుడు జరిగినఎన్నికలు, భారత సమిష్టులలో సైనికదురాక్రమణ వృత్తాన్ని అత్యధిక ప్రాధాన్యంవచ్చింది. భారతదేశం మొత్తంమీద కేరళలోనే కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి వచ్చింది. 28 మంది పాలన పిమ్మట ప్రజాస్వామ్యపక్షాలు "విమోచన సమరం" ద్వారా ఆ ప్రభుత్వాన్ని గద్దెదించిన పిమ్మట ఈ ఎన్నికలు జరిగినందున, ఇది కమ్యూనిజానికి-ప్రజాస్వామ్యానికి మధ్య సమరంగా అందరూ పరిగణించారు. దీని కొక అంతర్జాతీయ దృష్టి కూడా వచ్చింది.

ఒక రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలలో ఒకేరోజున పోలింగ్ ను ఏర్పాటుచేసి, ప్రశాంతంగా పూర్తి చేయడమనేది ప్రపంచం మొత్తంమీద పెద్ద విశేషంగా పరిగణిస్తున్నారు. బ్యాలట్ పత్రాలమీద వోటర్లు గుర్తుపెట్టే పద్ధతిని అనుసరించినా, కుట్టనాడ్ ప్రాంతంలోని గ్రామంలోని రెండు బూత్‌లలో నూటికి నూరు వోట్లు పోలు జరిగాయి. అలెప్పీ పట్టణంలోని ఏడు బూత్‌లలోను, మరికొన్ని చోట్లను కూడా నూటికి 98 - 99 వోట్లు పోలుజరిగాయి. ఇక రాష్ట్రం మొత్తంమీద పోలుజరిగిన సగటువోట్ల నూటికి 80-90 గా వున్నాయి.

పోలింగ్ ప్రారంభం కావలసిన సమయానికి అరగంట తరువాత వోటర్లు పోలింగ్ బూత్ లకు రావాలని, అధికారులు విజ్ఞప్తి చేసినా, చాలాచోట్ల రెండుగంటలు ముందుగా వచ్చి, బారులుతీరి నిలిచారు. పోలింగ్ ప్రారంభమైన మొదటి మూడుగంటల లోనే నూటికి 30 వోట్లుపోలు జరిగిపోయాయి. పాలఘాట్ జిల్లాలోని కుమారపుత్తూరు అనే గ్రామంలోని 732 మంది వోటర్లలోను 720 మంది వోటు చేశారంటే రెండుగంటలు గడుగుగానే పోలింగ్ పూర్తిఅయింది. మిగిలిన 12 మంది వోటర్లు గ్రామంలో లేరట.

రాజకీయాల రాష్ట్రంగా ప్రసిద్ధి చెందిన కేరళ రాష్ట్రంలో 1952 అనంతరం జరిగిన ఈ సార్వజనీన ఎన్నికలలో వోటర్ల తీర్పు ఇలా ఇప్పుడు సమాప్తమైంది. ఇక వచ్చే అయిదు సంవత్సరాలకు సుస్థిరమైన మంత్రివర్గాన్ని, పరిపాలనను ఇప్పుడు గెలుపొందిన ప్రజాస్వామ్య పక్షాలు ప్రజలు కోరుతున్నవిధంగా సమైక్యతతో రాష్ట్రానికి సమకూర్చగలవా లేదా అన్నది ఇక పరిష్కారం కావలసిన సమస్యగా మిగిలింది. ఫిబ్రవరి 15 వ తేదీకి కొత్తమంత్రివర్గం ఏర్పాటు కాగలదని భావిస్తున్నాను.

డీగాల్ ప్రభుత్వానికి విశేషాధికారాలు

బిల్లు ఆమోదం: ప్రజాస్వామిక వ్యతిరేక శక్తులపై తీవ్రచర్య

పారిస్, ఫిబ్రవరి 3: అల్జీరియాలో పరిస్థితిని సరాసరి ఎదుర్కొనడానికి, ఫ్రాన్సులోని ప్రజాస్వామిక వ్యతిరేక సంస్థలను అదుపులో వుంచడానికి డీగాల్ ప్రభుత్వానికి ఏడాది పాటు ప్రత్యేకాధికారాలు యిచ్చేబిల్లును సెనెట్ సేమ అత్యధికమైన మెజారిటీతో ఆమోదించింది.

బిల్లును ఆమోదిస్తూ 225మంది వోటు చెయ్యడం 39 మంది వ్యతిరేకించారు. 18మంది ఎటూ వోటు చెయ్యలేదు. జాతీయ అసెంబ్లీ ఇంతకు ముందే బిల్లును ఆమోదించింది.

ఉభయ సభలు ఆమోదించినందున బిల్లు చట్టమైపోయింది. శుక్రవారం నాడు ఈ చట్టం ప్రకారం తీసుకోవలసిన చర్యలు గురించి సమగ్రంగా చర్చిస్తుంది. మంత్రివర్గ సమావేశానికి డీగాల్ అధ్యక్షత వహిస్తారు.

ప్రధాని శ్రీమైకెల్ డెబ్రాసెట్ లో ప్రసంగిస్తూ బిల్లును ఆమోదించవలసిందని పార్టీలను కోరారు. గత వారం ప్రభుత్వం కూలిపోయేటంతటి పరిస్థితి ఎర్పడిందన్నారు.

డీగాల్ అల్జీరియా ప్రయాణం వాయిదా

పారిస్, ఫిబ్రవరి 3: శుక్రవారం నాడు అల్జీరియా సందర్శించవలసిన ఫ్రెంచి అధ్యక్షుడు చార్లెస్ డీగాల్ తన ప్రయాణాన్ని వాయిదా వేసుకొన్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. తిరిగి ఎప్పుడు ఆయన బయలు దేరవన్నదీ యింకా నిర్ణయం కాలేదు.

ఒక పక్షం రోజులకు మాత్రమే డీగాల్ ప్రయాణం వాయిదా పడినట్లు అల్జీయర్స్‌లో అనుకొంటున్నారు.

రైలులోంచి జారిపడిన వ్యక్తి మరణం

ఒంగోలు, ఫిబ్రవరి 1: ఎమ్. సత్యనారాయణ అనే వ్యక్తి రేణిగుంట ప్యాసెంజరులోంచి చీరాలదాటాక సేమ నుంచి కాలుజారి కిందపడ్డాడు. ఒంగోలు ఆసుపత్రికి తీసుకువచ్చారు. మరణించాడు. ప్రమాదవశాత్తు జరిగిన మరణమని శవపంచాయతీలో పోలీసులు నిర్ధారించారు. (స్వ. వి.)

కేరళ పార్టీలు:

బలాబలాలు

126 మంది సభ్యులుగల కేరళ శాసనసభలో పార్టీల బలాబలాలు ఇవి:

కాంగ్రెసు	62
కమ్యూనిస్టు	25
ప్రజా సోషలిస్టు	20
ముస్లింలీగు	11
కమ్యూనిస్టుల స్వతంత్రులు	3
స్వతంత్రులు	1
ఆర్. ఎస్. పి.	1
కర్నాటకసమితి	1
	124

లోక్ సభ బడ్జెట్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: వచ్చే సోమవారం ప్రారంభం అవుతున్న లోక్‌సభ సమావేశం ఏప్రిల్ 29-వ తేదీ వరకూ జరుగుతుంది. రైల్వే బడ్జెట్ ఈనెల 17-వ తేదీన జనరల్ బడ్జెట్ ఈనెల 29-వ తేదీన సభ ముందుకు వస్తాయి.

కింగ్‌కోఠీ ప్రాంతంలో నిషేధాజ్ఞ

హైదరాబాద్, ఫిబ్రవరి 3: నిజాం రాజధిపనం కింగ్ కోఠీ ప్రాంతం, ఆ చుట్టూ అర మైలులోపు ఊరేగింపులను, సమావేశాలను నిషేధిస్తూ నగర పోలీసు కమిషనర్ వుత్తర్వు జారీ చేశారు. హైదరాబాద్ పోలీసుల చట్టంక్రింద జారీ అయిన ఈ వుత్తర్వు శుక్రవారం ఉదయం 8 గంటలనుండి ఫిబ్రవరి 11 వరకు ఒక వారం రోజుల పాటు అమలులోవుంటుంది. కింగ్ కోఠి నుండి తొలగించబడిన ఉద్యోగులు ప్రదర్శనములు జరుపదలచినట్లు నమ్మకంగా తెలిసినందున ఈ వుత్తర్వు జారీ అయినట్లు తెలుస్తోంది.

హెల్సంకీలో డా॥ రాధాకృష్ణన్

హెల్సంకి, ఫిబ్రవరి 4: ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్టాక్‌హోంనుంచి నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. వీరిక్కడ రెండు రోజులుంటారు. ఫిన్లాండ్ ప్రధాని శ్రీ వి. జె. సుక్సెలైనెన్, విదేశాంగమంత్రి శ్రీ రాల్ఫ్ హోయార్ గ్రేన్ ప్రభృతులు ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. డా॥ రాధాకృష్ణన్ మున్న ఉప్సలా విశ్వవిద్యాలయంలో ప్రసంగించారు.

గోవర్ధన మఠానికి సీళ్ళు

కటక్, ఫిబ్రవరి 3: పూరీ గోవర్ధన మఠం అధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్యభారతి కృష్ణతీర్థ, నిర్యాణాన్ని పురస్కరించుకొని గోవర్ధన మఠం తాలూకు ఆస్తులకు, భవనాలకు ప్రభుత్వోద్యోగులు గతిరాత్రి సీళ్ళు వేశారు. జాగ్రత్తలో సం నీరీపని చేసినట్లు తెలుస్తున్నది.

'విద్యాలయాల్లో సహకారాన్ని పాఠ్యాంశం చేయాలి'

అనధికార సహకారుల సమావేశంలో వి. ఎల్. మెహతా ప్రభృతుల సూచన

జైపూర్, ఫిబ్రవరి 3: పాఠశాలలు, కళాశాలల్లో సహకారాన్ని పాఠ్యాంశం చేయాలనీ, ఉపాధ్యాయ శిక్షణాలయాలలో దీనిని నిర్బంధ పాఠ్యాంశంగా నిర్ణయించాలనీ శ్రీ వి. ఎల్. మెహతా ప్రభృతులు సూచించారు.

సహకారోద్యమంలో పనిచేసే అనధికారుల సమావేశం ఇక్కడ రెండు రోజులజరిగి నిన్న ముగిసింది. ఈ సమావేశపు చర్చల ఫలితాంశం ఏమిటంటే- రైతుల సహకార వ్యవస్థలు ఫెడరల్ పద్ధతిలో అపెక్స్ సంస్థలు కలిగివుండాలనే అభిప్రాయం అంతట వెల్లడించారు. ఈ ఉద్యమంలో పనిచేసేవారికి తర్ఫీదుఇచ్చే బాధ్యత అనధికారసంస్థలపై వుండాలనే భావంకూడా వెల్లడయింది. తర్ఫీదు ఇప్పించేందుకు కలసిన సొమ్మును ఆయా సహకార సంస్థలే క్రమేణా సమకూర్చుకోవాలి. ఆదిలో కేంద్ర సంస్థలు ధనసహాయం చేయాలి.

సమావేశం ఆకర్షణ కేంద్ర సహకార మంత్రి శ్రీ ఎస్. కె. డే ప్రసంగిస్తూ, సహకారోద్యమానికి సంబంధించిన ముఖ్యమైన విధానాలను రూపొందించే సందర్భంలో అనధికారులతో సంప్రతిస్తామన్నారు. పంచాయతీలకు ఏర్పాటు చేసే విద్యా కార్యక్రమం సహకారంలో ఉత్తమ శిక్షణకు అవకాశం ఇవ్వాలదన్నారు. సహకార సౌకర్యాలు అధికంగా సమకూర్చకలిగితేనే సహకార సంస్థలు ఎక్కువగా ఎర్పడటంగానీ, ఎక్కువమంది వాటిలో చేరటంగానీ జరుగుతుందనేది నిజమేనని, ఈ విషయాన్ని శ్రీ వి. ఎల్. మెహతా అధ్యక్షుడుగా వున్న సంఘం పరిశీలిస్తున్నదనీ శ్రీ డే అన్నారు.

సౌందర్య మహాల్, మద్రాసు-1నందు S. L. V. S. నాటక పార్టీలవారు 5-2-60.

1. ప్రత్యూష.
2. ఇద(నా)లోకం.
3. పెండ్లి చూపులు.

టిక్కెట్లు: రూ. 2, 1, 50 nP.

ఏజెంట్లు కావలెను

శాల్వలు, శిల్కు వస్త్రములు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. కాంపిల్సు ఉచితంగా పంపెదము. M/s. Bharat Knitting Works, Ludhiana.

ప్రకటన

ముదిగుబ్బలో (అనంతపురం జిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతి బాగ్యతిపై విక్రయించుటకు శ్రీ జి. పెద్దన్న నియమించబడినది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
(హెడ్ ఆఫీసు: ఫస్ట్‌లైన్ బీచ్, మద్రాసు-1.)

విదేశీ మారకముతోనహా అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపార వసతులను, ఇండియా, సిలోన్, మలయాల యందంతటా వ్యాపించియున్న తమ

23 స్థానిక కార్యాలయములద్వారా, మరియు 115 శాఖలద్వారా

జరుపుటకు యెల్లప్పుడు సర్వసిద్ధముగా నున్నది.

లండన్ ఏజెంట్లు:
వెస్ట్ మినిస్టర్ బ్యాంక్ లిమిటెడ్

న్యూయార్క్ ఏజెంట్లు:
ఫస్ట్ నేషనల్ సిటీ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్

బి రామకృష్ణారావు,
మేనేజింగ్ సెక్రటరి.

దక్షిణ రైల్వే

రైల్వే డిపార్టుమెంటు వారిచే వడుపబడు, శాకాహార, ఫలహార శాలలకు ఈ దిగువ తెలిపిన విలువులను పప్లయి చేయుటకు వీలు కలిగిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పామ్లెట్ పేరు	శాకాహార ఫలహారశాల	కాంట్రాక్టు కాల పరిమితి దినపు తేదీ నుండి 1 సం॥రం
1.	ఆవు పాలు, గేదె పాలు, వెన్న కాచిన నెయ్యి.	రేణిగుంట	21-5-1960
2.	ఆవు పాలు, గేదె పాలు	బెంగుళూరుసిటీ	21-5-1960

2. టెండర్లు నిర్ణయించిన ఫారములో పంపవలెను. సదరు ఫారములు కావలసినవారు పెట్టు 1టికి రు. 5 (అయిదు రూపాయలు) మాత్రం, స్వయంగా గాని లేక మనియార్డరు ద్వారాగాని, చీఫ్ క్యాషియరు, దక్షిణరైల్వే పాత్రుబౌకా, మద్రాసు-3 వారికి మాత్రము సదరు సొమ్ము చెల్లించుటకు గల కారణములు వివరిస్తూ చెల్లించి పొందిన రశీదును చూపి క్రింది సంతకముదారు వారి అభీష్టమునుండి పొందవచ్చును. టెండరును పాటకు మాత్రముగాని, వెన్న కాచిన నెయ్యికిగాని లేక రెండు కొదలసినచోట రెంటికిగాని దాఖలు చేయవచ్చును. కాని ఒక్కొక్క పలహారశాలకు విడివిడిగా టెండర్లు పంపవలెను.

3. టెండరు ఫారములు ఇతరులకు మార్చకూడదు. 26-2-1960 తేదీ 3 గం॥లకు దరిమిలాన టెండరు ఫారములు అమ్మబడవు.

4. ఫారవత్తు సొమ్ము క్రింది 1 ఒక్కొక్క టెండరుకు రు. 150, చీఫ్ క్యాషియరు, దక్షిణరైల్వే, మద్రాసు-3 కు రొఖముగా గాని, మనియార్డరు ద్వారా గాని 4-3-60 తేదీన మ॥ 3 గంటలకు మించకుండా చెల్లించవలెను.

5. టెండర్లను 11-3-60 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ముందుగా దాఖలు చేయవలెను. సదరు టెండరువంట ఇక్కడ కంట్రాక్టు ఒరిజినల్ పర్మిషిక్టు, బ్యాంకు రెఫరెన్సు లేక పప్లయిలు సక్రమముగా జరుపగలరనే హామీకిగాను యితర విధములైన సంతృప్తికరమైన ఋజువు పత్రము జతపర్చి పంపవలెను.

6. రైల్వే పరిపాలన శాఖవారు తక్కువ టెండరు అంగీకరించుటకుగాని, యే యితర టెండరునైన పూర్తిగా లేక కొంత భాగము మాత్రము అంగీకరించు బాధ్యతగాని వహింపరు. మరియు ఆవుపాల కంట్రాక్టుగాని, గేదె పాల కంట్రాక్టుగాని, లేక వెన్న కాచిన నెయ్యి కంట్రాక్టుగాని విభాగించి, ఒకరికంటె యెక్కువమంది కంట్రాక్టర్లకు యిచ్చే అధికారమును కూడా రిజర్వు చేసికొనియున్నారు. మరియు రైల్వే పరిపాలన శాఖవారు, ఆవుపాల పప్లయి కంట్రాక్టు, గేదెపాల పప్లయి కంట్రాక్టు, వెన్న కాచిన నెయ్యి కంట్రాక్టు ఒకే ఒక టెండరుకు యిచ్చే బాధ్యత కూడా వహింపరు.

షరా: పాలు, వెన్న కాచిన నెయ్యి పప్లయిలకు విలువను వైశాఖాహార, ఫలహార శాలలద్వారా ప్రతిదినము అప్పటికప్పుడు చెల్లించబడును. కానీ యీ పద్ధతి మారుటకు అవకాశము గలదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
మద్రాసు-3/28-1-60.

అదే వెలకు నూటికి 30 పాళ్లు ఎక్కువ అమృతాంజనము

ఈ కొత్త ప్యాకింగ్‌లో

అమృతాంజనము ఇంటింటా అత్యంత ఆవశ్యకము అత్యంత ఉపయోగకరము. అందుచేత నదా అదే వెలకు ఎల్లప్పుడు ఇవ్వాలని మా అకాంక్ష. ఎవరకు నేడు నూటికి 30 పాళ్లు అదనంగా అమృతాంజనము పట్టే పెద్దబుడ్డి కొత్త ప్యాకింగ్ తీసుకురాగలిగాము.

అమృతాంజనము బాధను నివారించడమే గాక బాధకారణాన్ని కూడా నిర్మూలిస్తుంది. రక్త సంచయాన్ని శమింపజేసి రక్త ప్రవాహమును క్రమపరచుటకు ఉపయోగించును. ప్రతి పారి దీనిని అతి కొంచెమే ఉపయోగించవలసి ఉండడంచేత ఒక బుడ్డి వెలలతరబడి వస్తుంది.

ఇంట్లో ఎవరికో ఒకరికి అమృతాంజనము కావలసి ఉంటుంది—నేడే ఇంటికి ఒక కొత్త ప్యాకింగ్ అమృతాంజనము తీసుకువెళ్లండి

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4 బొంబాయి, కలకత్తా & న్యూఢిల్లీ

అద్దకపు రంగుల కర్మాగారం

పశ్చిమ జర్మనీ సంస్థతో ఒప్పందం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: అద్దకపు రంగులను తయారు చేయటానికి పంక్చ్వించిన మధ్యరకపు కర్మాగారం ఒకదానిని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం బయర్ సంస్థతో ఒక ఒప్పందం చేసుకున్నది. ఈ వారాంతంలోగా ఈ ఒప్పందపై సంతకాలు పూర్తి అవుతాయి. సుప్రసిద్ధమైన ఈ పశ్చిమ జర్మనీ సంస్థ, భారతదేశంలో అద్దకపు రంగుల పరిశ్రమకు మొదట్లో ఒక నివేదికను తయారుచేసి ఉంది.

అన్నపూర్ణ శిఖరారోహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: 26,041 అడుగుల ఎత్తునకల అన్నపూర్ణ శిఖరాన్ని (రెండవది) ఆదివారం హిందయిత్నించెబ్రిటిష్ నేపాల్ సైకులతో భారత సైనికులుకూడా చేరుకున్నారు. పశ్చిమ నేపాల్‌లో ఎవరెస్ట్ ప్రాంతంలోవున్న ఈ శిఖరం పైకి వెళ్లడానికి 1957 లో బ్రిటిష్ బృందం మొదటి ప్రయత్నించింది కాని గమ్యం చేరలేదు. మానవుడు యింకా జయించని అత్యున్నత శిఖరాలలో యిది మూడవది. మిగిలిన రెండు శిఖరాలు నేపాల్ లోని దవళగిరి, టిబెట్ లోని గోశైంతాన్.

'దేశంలో వస్త్రకాటకం వచ్చే భయం లేదు'

అధికారవర్గాల హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: మన దేశంలో వస్త్రకాటకం వచ్చే భయం ఏమీ లేదని కావలసినంత వస్త్రం నిలవఉందని అధికారికవర్గాలవారు నేడు అన్నారు.

బట్టల మిల్లులవద్ద సరుకు ఆగిపోలేదని, ప్రతి సరఫరా కూడా అంతరిక్షమాత్రంగానే వున్నదనీ అంగుచేత బట్టలకు కరవు ఏర్పడవచ్చునని కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలను విమర్శిస్తూ ఈ వర్గాలవారు ఇంకా ఇట్లా అన్నారు, తాము తయారుచేసే బట్టలను పోటీపడి అమ్ముకొంటున్న 400 పైచిలుకు మిల్లులవారూ, చేనేత, ఖాదీపరిశ్రమలవారూ అంతాకలసి బట్టలకు కరవు ఏర్పడేటట్టు చేసారని మేము అనుకోవడం లేదు. పైగా, పోయినవేడాది మిల్లులు 4½ బిలియన్ గజాలబట్టా, చేమగ్గం, మరి సుగ్గాలవారు 2228 మిలియన్ గజాల బట్టా తయారుచేసి వుంటారని అంచనా. ఇటీవల ఎగుమతులు విస్తారంగా జరిగినా దేశంలో వాడకానికి కావలసినంతబట్ట వుంది. మిల్లులు ఇంకా ఎక్కువబట్టను ఉత్పత్తి చేయగలవు కూడాన.

ప్రతి సరఫరా విషయంలో ప్రభుత్వము లోటుఏర్పడకుండా చేయటానికి ప్రయత్నిస్తోంది. 1.2 మిలియన్ల టేలుల ఎగుమతికికూడా ఏర్పాటుచేసింది. అవసరమైతే ఇంకా ఎక్కువప్రత్తిని దిగుమతిచేస్తుంది.

తెనాలి గౌడసంఘ సమావేశం

తెనాలి, ఫిబ్రవరి 1: పట్టణ గౌడ సంఘ ప్రత్యేకపర సమావేశం నేడు శ్రీ భీమునిపల్లి రాములు అధ్యక్షతన జరిగింది. ఈనెల 12,13,14 తేదీలలో గుంటూరులో జరుగు వెనుకబడిన తరగతులు ప్రత్యేక మహాసభలకు దీనవ ప్రతినిధులను ఎన్నుకున్నారు.

భీమునిపల్లి రాములు, భీమునిపల్లి గురవయ్య, విరిమలు నరేసూన్, వీరమలు లక్ష్మయ్య, గిరి నూరయ్య గారలు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య

కర్నూలుకు రాక: ప్రజల ఘనస్వాగతం

కర్నూలు, ఫిబ్రవరి 2: ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ప్రజా నిర్మాణశాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రణాళికలశాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇవాళ్ళ యిక్కడికి వచ్చారు. నేడు నంద్యాల జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. బి. రాజారావు, డెప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మలహోత్రి, శాసన సభ్యులు శ్రీయుతులు పి. పి. తిమ్మారెడ్డి, జి. వెంకటరెడ్డి, ఇ. అయ్యపురెడ్డి, ఎన్. కె. లింగం, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ మహామూద్ అలీఖాన్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి శ్రీ సిద్దయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేవంటి వెంకటసుబ్బయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య, శ్రీయుతులు ఎస్. రామలింగయ్య, ఎమ్. హుసేనప్ప, హాజీ పయ్యన్ అహమ్మద్ బాషా, ఆర్. వి. శేషాద్రి, జి. తిమ్మారెడ్డి, శ్రీమతి పి. రామానుజమ్మ, శ్రీమతి వై. వి. శేషమ్మ మొదలైనవారు స్వాగతం చెప్పారు.

మంత్రులు నేడు నుమంచి నూతన ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్లారు. దారిలో స్థానిక స్త్రీల కళాశాల విద్యార్థినులు స్వాగతం చెప్పారు. అతిథి గృహంలో అధికారులను మంత్రులకు జిల్లా కలెక్టరు పరిచయం చేశారు.

పాతకోలం టాపురేవి జీపులో ఊరేగింపు జరిగింది. పోలీసు మైదానంలో పిల్లల వినోద ప్రదర్శన నేడు మంత్రులు చూచారు. ముఖ్యమంత్రి అయిన తరువాత శ్రీ సంజీవయ్య కర్నూలుకు రావడం ఇదే మొదటిసారి. నేడు సమర్థికోత్సాహంతో అధికారులూ, అనధికారులూ స్వాగతం చెప్పారు.

మైసూరు భూసంస్కరణల బిల్లుపై చర్చలు

ఆంధ్రప్రదేశ్ లోవలెనే రూపొందించే సంకల్పం

బెంగుళూరు, ఫిబ్రవరి 1: ఐదుగురు సభ్యులుగల కుటుంబానికి పాలీవారు. 8400 ఆదాయం వుండగల భూమిని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించాలని మైసూరు భూసంస్కరణల బిల్లులో పేర్కొన్నారు. అయితే దీనిని ఆంధ్రప్రదేశ్ లో వలెనే రు. 5400 వరకు పెంచాలని ఆలోచిస్తున్నారు.

సంయుక్త పరిశీలనా సంఘం ప్రథమ సమావేశం నేడు జరిగింది. కుటుంబ కనుతెలు, గరిష్ఠ పరిమితులు నిర్ణయించటం గురించి చర్చించారు. రెవెన్యూమంత్రి శ్రీ మంజప్ప అధ్యక్షత వహించారు.

కుటుంబ కమతాలు నిర్ణయించేటప్పుడు నికరాదాయాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. పరిమితి నిర్ణయం గురించి అభిప్రాయభేదాలు వచ్చాయి. అయితే చాలామంది మొత్తం భూమికి పరిమితి నిర్ణయించనిదే అది భూసంస్కరణే కాబోదని సూచించారు.

ఖమ్మంజిల్లాలో గవర్నరు పర్యటన

ఖమ్మంపెట్టు, ఫిబ్రవరి 2: గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఈనెల 21 వ తేదీ నుంచి మూడురోజులు ఖమ్మంజిల్లాలో పర్యటిస్తారని తెలిసింది. (స్వ. వి.)

కాంగ్రెసు వాదులపై దౌర్జన్యం

విశ్వనాథపల్లి, జనవరి 31: ఈనెల 27 పాయింత్రం బజారునుంచి ఇంటికి తిరిగి వస్తుండగా నుండూరు గుర్రయ్య, వెంకట్రామయ్య తోట వెంకట్రామయ్య కొండపేటి వెంకట్రామయ్య అను కాంగ్రెసు వాదులపై కొందరు గుండాలు దాడిచేసినట్లారని వీరిలో కమ్యూనిస్టులు కూడా వున్నారని శ్రీ తోట వెంకటేశ్వర్లు తెలుపుతున్నారు. ప్రమాదకరమైన దెబ్బలుతగిలిన గుర్రయ్య వెంకట్రామయ్య, తోట వెంకట్రామయ్య గారలను అవనిగడ్డ ఆస్పత్రిలోచేర్చారు.

బొంబాయి, ఫిబ్రవరి 2: ప్రాంతీయ భాషను పరిపాలనా వ్యవహారాలకు స్వీకరించటానికి బొంబాయి ప్రభుత్వం ఇంతవరకు జరిపిన కృషి అత్యల్పమని ప్రైమరీ విద్యావిషయంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంఘం, తమ నివేదికలో పేర్కొన్నది.

బొంబాయి ఆంధ్రవైద్య విద్యార్థుల సమావేశం

బొంబాయి ఫిబ్రవరి 2: ఆంధ్రవైద్య విద్యార్థి సమితి మొదటి సమావేశం జనవరి 31 తేదీ జి. ఎస్. హాస్టల్ (దాదర్)లో జరిగినది. శ్రీ కొంపల్లి కోటలింగం అధ్యక్షతన వహించారు. త్వరలో కార్యదర్శి ఎన్నికలు జరుపుటకు, తేలుగు దిన, వార, మాస పత్రికలు తెప్పించుటకు నిర్ణయించారు.

ఖమ్మంజిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

ఖమ్మంపెట్టు, ఫిబ్రవరి 2: ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈనెల 10 వ తేదీనుంచి రెండురోజులు ఈజిల్లాలోని కొండపల్లి ఫిర్కా, మధిర, బొమ్మకల్లు, అశ్వారావుపేట, కిల్లూగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని తెలిసింది. భద్రాచలం రామదాసు స్మారకచిహ్నంగా నేలకొండపల్లి గ్రామంలోగల 15 వేల ఖర్చుతో గ్రామస్థులు నిర్మించిన రామదాసు పాఠశాల పురమందిరానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరుపుతారని తెలిసింది. (స్వ. వి.)

భద్రావతి ఇనుము ఉక్కు కర్మాగారం

నిర్వహణకు ప్రత్యేకసంస్థ ఏర్పాటే ఆలోచన

బెంగుళూరు, జనవరి 24: భద్రావతిలోని ప్రభుత్వఇనుము, ఉక్కు, కర్మాగారం నిర్వహణకు ఒక సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ టి. మరియప్ప ఉక్కుకర్మాగారం 37-వ వార్షికోత్సవ సందర్భంలో చెప్పడం జరిగింది. పెద్దఎత్తున ఉక్కు పరిశ్రమలు దేశంలో నెలకొంటున్న ఈ సమయంలో చిన్న పరిశ్రమలు సమష్టిగా సంస్థలు ఏర్పాటు చేసుకుని కేంద్రప్రభుత్వం స్వీకరించటం మంచిదని సూచించారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు కలసి సహకరించాలన్నారు.

డైరెక్టరు వ్యక్తిగతమిస్తూ ఈ కర్మాగారం అభివృద్ధికి విస్తరణకు కేంద్రప్రభుత్వం పథకం రూపొందించేందుకు ఇందులోనే ఇక ఏటా లక్షటన్నులవరకు ఉత్పత్తి పెంచగలదనీ తెలిపారు.

మీరు సందేహించక నమ్మకముంచతగినవి.

షాంక్స్



మలేరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అమోదించినది

షాంక్స్ సింగిల్ -పుల్ హోమోస్ పిడతోట్లు దోమలు దూరవిని, వాటి రేవి సెవన్ పద్ధతిన పని చేయును. కాలాల్లం పనిచేసి, మన్నికలో దీనితో సమానం మించును.

జే. బి. నారన్ & సన్స్ లిమిటెడ్, ఫీవర్ హౌస్, కలకత్తా.

JB-6-59

నేడే విడుదల:- రామమహల్ — ఏలూరు.





డిస్ట్రిబ్యూటర్లు:— ఆంధ్ర ... పూర్ణ; సీడెడ్ ... వసంతా; నైజాం ... ప్రభాత్; మైసూర్ ... ఈస్టిండియా.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhuprasad. Phone: Madras 2544& 21747; Hyderabad 5703.